


www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 5 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 349 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఇస్రో చీఫ్ సోమనాథ్‌కు క్యాన్సర్

ఆదిత్య ఎల్-1 ప్రయోగం రోజే నిర్ధారణ



# మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు

## ఇదీ మా ప్రభుత్వ పనితీరు: సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 4 (అక్షరం న్యూస్)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 3 నెలల్లోనే 30వేల ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. లెక్చరర్స్, టీచర్స్, డ్రగ్ ఇన్ స్పెక్టర్, మెడికల్ సిబ్బందికి ఉద్యోగ నియామక పత్రాలను ఇవాళ ఎల్బీస్టేడియంలో అందజేశారు

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. టిఎస్పిఎస్సి ని పూర్తిగా ప్రక్షాళనలు చేశాం. మూడు నెలల్లోనే 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని.. గత ప్రభుత్వం ఫామ్ హౌస్ మత్తులో ఉండే నిరుద్యోగ సమస్యలను పట్టించుకోలేదన్నారు..

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రశ్నాపత్రాలు ఏ జిరాక్స్ సెంటర్లో భయటపడతాయో తెలియని పరిస్థితి ఉండేది. కనీసం పెంపుడు కుక్కకు ఉన్న విలువ.. పేదోడి ప్రాణానికి లేదా అని ప్రశ్నించారు. కుటుంబ ఉద్యోగుల కోసం ప్రజల ఉద్యోగాలను ఊడగొట్టేందుకు ప్రయత్నం చేసింది. నేను కార్పొరేట్ స్కూల్లో చదువుకోలేదు.. ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నాను. గుంటూరు, గుడివాడలో చదువుకొని వచ్చిన వాళ్ళు నాకు ఇంగ్లీషు రాదని ఎగతాళి చేస్తున్నారు. విద్యార్థుల పై పెట్టే దానిని ఖర్చుగా చూడవద్దని.. పెట్టుబడిగా చూడాలన్నారు.

గత ప్రభుత్వ హయాంలో 6000 ప్రభుత్వ పాఠశాలలను గత ప్రభుత్వ మూసివేసింది. ఉద్యోగాలు రాక ఎంతో ఆత్మహత్య చేసుకోవడానికి కారణం ఎవరు అని ప్రశ్నించారు. మీ కళ్ళల్లో ఆనందం చూసేందుకే ఎల్బీ స్టేజియంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.నిరుద్యోగ యువతకు భరోసా కల్పించాలని.. మూడు నెలల్లో మా పనితీరు చూసి తీర్పు ఇవ్వండి అని కోరారు.



## బీఆర్ఎస్, కాంగ్రెస్

# రెండూ ఒక్కటే

### ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు



## లోక్‌సభ ఎన్నికలకు అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్.

### నలుగురి పేర్లతో తొలి జాబితా..

**హైదరాబాద్, మార్చి 4 (అక్షరం న్యూస్)**

త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల కోసం బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అభ్యర్థులను ప్రకటించారు. తొలి జాబితాలో నాలుగు పార్లమెంట్ నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేశారు. కరీంనగర్‌కు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లికి కొప్పుల ఈశ్వర్, ఖమ్మం నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ స్థానానికి మాలోత్ కవిత పేర్లను ప్రకటించారు.ఆది, సోమవారాల్లో నాలుగు పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన నేతలతో బీఆర్ఎస్ అధినేత వరుస సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లోక్‌సభ ఎన్నికలపై నేతలతో చర్చించి.. అభ్యర్థుల ఎంపికపై అభిప్రాయాలను సేకరించారు. ఈ క్రమంలో ముఖ్యనేతల అభిప్రాయం మేరకు.. సమష్టి నిర్ణయంతో తొలి విడుదతలో నలుగురు అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల బరిలో నిలువబోతున్న అభ్యర్థులకు కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.



## రాష్ట్రవ్యాప్తంగా 47 మంది

# డీఎస్పీల బదిలీలు..!

**హైదరాబాద్, మార్చి 4 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో 47 మంది డీఎస్పీలను ట్రాన్స్ ఫర్ చేస్తూ డీజీపీ రవిగుప్తా సోమవారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ డీఎస్పీగా ఉన్న శ్రీనివాస్ తులను సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఖాళీగా ఉన్న ఏసీపీగా నియమించారు. మహబూబ్ నగర్ ఎస్బీ అండ్ సెక్యూరిటీ డీఎస్పీగా పని చేస్తున్న పీ నాగభూషణాన్ని ప్రస్తుతం సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఖాళీగా ఉన్న శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీగా నియమించారు. హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో పోస్టింగ్ కోసం వేచి ఉన్న డీఎస్పీ నాధూని వాసు నారాగిరిని మహబూబ్ నగర్ ఎస్బీ అండ్ సెక్యూరిటీ డీఎస్పీగా నియమించారు.




# వరంగల్‌లో విషాదం..

## విద్యుత్ షాక్‌తో ముగ్గురు యువకులు మృతి





## రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి ముందుకు

### సీఎం రేవంత్‌రెడ్డి

## డెయిరీ రంగాన్ని ఉన్నతంగా

# తీర్చిదిద్దుతాం

### డిప్యూటీ సీఎం భట్టి మల్లు భట్టి విక్రమార్క



## రాష్ట్రవ్యాప్తంగా 47 మంది

# డీఎస్పీల బదిలీలు..!

ఏసీబీ డీఎస్పీగా పని చేస్తున్న మామిడిపల్లి వెంకట శ్రీనివాస రావును రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మల్కాజిగిరి ట్రాఫిక్ ఏసీపీగా నియమించారు. డీజీపీ కార్యాలయంలో పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న డీఎస్పీ జోగుల నర్సయ్యను ప్రస్తుతం ఇంటెలిజెన్స్ విభాగంలో ఖాళీగా ఉన్న డీఎస్పీగా నియమించారు. డీజీపీ కార్యాలయంలో పోస్టింగ్ కోసం చూస్తున్న డీఎస్పీ పింగిళి నరేశ్ రెడ్డిని ఇంటెలిజెన్స్ విభాగంలో ఖాళీగా ఉన్న ఇంటెలిజెన్స్ డీఎస్పీగా నియమించారు. డీజీపీ కార్యాలయంలో పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న కిర్రా సతీశ్ బాబును వరంగల్ పీటీసీ డీఎస్పీగా నియమించారు. వరంగల్ పీటీసీ డీఎస్పీగా ఉన్న వడ్డె ప్రసన్న కుమార్‌ను సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో డబ్ల్యూ అండ్ సీఎస్ డబ్ల్యూ ఏసీపీగా బదిలీ చేశారు.

సైబరాబాద్ డబ్ల్యూ అండ్ సీఎస్‌డబ్ల్యూ ఏసీపీ నారాయణ్ సింగ్ బీఎస్ ను ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఈఓడబ్ల్యూ ఏసీపీగా ట్రాన్స్ ఫర్ చేశారు. డీజీపీ కార్యాలయంలో వెయింటింగ్ లో ఉన్న డీఎస్పీ చింతా ఉమా మహేశ్వర రావును ఖాళీగా ఉన్న అమీర్ పేట పీటీసీ డీఎస్పీగా నియమించారు. డీజీపీ కార్యాలయంలో పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న చత్తారి అంజయ్యను సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీగా నియమించారు. డీజీపీ ఆఫీసులో పోస్టింగ్ కోసం వేచి ఉన్న డీఎస్పీ సుదర్శన్ సంగేపాగును హైదరాబాద్ డీసీఆర్బీ డీఎస్పీగా నియమించారు. మహబూబ్ నగర్ డీసీఆర్బీ ఫంక్షనల్ వెర్టికల్స్ డీఎస్పీగా ఉన్న ముద్దసాని కిరణ్ కుమార్ ను ఖాళీగా ఉన్న హైదరాబాద్ సీసీఎస్ అండ్ డీడీ ఏసీపీగా బదిలీ చేశారు. హైదరాబాద్ సౌత్ ఈస్ట్ ట్రాఫిక్ ఏసీపీ కందుల సత్యానారాయణను మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీగా ట్రాన్స్ ఫర్ చేశారు.

డీజీపీ కార్యాలంయలో పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న డీఎస్పీ సుందరగిరి శ్రీనివాసరావును నిజామాబాద్ ఎస్బీ అండ్ సెక్యూరిటీ ఏసీపీగా, బాలాజీ అంబోత్ ఏ ఏ బాల్యను రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీగా, నర్సింగోజు వెంకటేశ్ ను ఖమ్మం ఎస్బీ అండ్ సెక్యూరిటీ ఏసీపీగా నియమించారు. పోస్టింగ్ కోసం వేచి ఉన్న చావా శంకర్ రెడ్డిని సిద్దిపేట సీసీఆర్బీ ఫంక్షనల్ వెర్టికల్స్ ఏసీపీగా నియమించి, ఇంటెలిజెన్స్ కు అటాచ్ చేశారు.

డీజీపీ కార్యాలయంలో వెయింటింగ్ లో ఉన్న సీహెచ్ వై శ్రీనివాస్ కుమార్ ను ప్రస్తుతం సీఐడీ విభాగంలో ఖాళీగా ఉన్న డీఎస్పీగా నియమించారు. ములుగు డీసీఆర్బీ ఫంక్షనల్ డీఎస్పీగా ఉన్న ఎన్ సుభాష్ బాబును సైబర్ సెక్యూరిటీ డీఎస్పీగా నియమించారు. డీజీపీ కార్యాలయంలో ఖాళీగా ఉన్న దోనూరు భాస్కర్ రెడ్డిని సీఐడీలో పీఎస్ క్యూఎంయూ డీఎస్పీగా నియమించారు. డీజీపీ ఆఫీసులో వెయింటింగ్ లో ఉన్న సందిళ్ల లక్ష్మీ నారాయణను మహబూబ్ నగర్ సీసీఎస్ డీఎస్పీగా నియమించారు. మహబూబ్ నగర్ సీసీఎస్ డీఎస్పీగా ఉన్న లక్ష్మణ్ ను హైదరాబాద్ సిటీ సౌత్ జోన్ ట్రాఫిక్ -4 ఏసీపీగా బదిలీ చేశారు.

డీజీపీ ఆఫీసులో వేచి చూస్తున్న గీడిపల్లి రణవీర్ రెడ్డిని రంగారెడ్డి డీసీఆర్బీ డీఎస్పీగా ట్రాన్స్ ఫర్ చేశారు. డీజీపీ కార్యాలయంలో వెయింటింగ్ లో ఉన్న కొంతం చంద్రశేఖర్ రెడ్డిని మెదక్ జిల్లా డీసీఆర్బీ డీఎస్పీగా బదిలీ చేశారు. డీజీపీ ఆఫీసులో పోస్టింగ్ కోసం చూస్తున్న పెంకుల మురళీ క్రుష్ణను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్బీ డీఎస్పీగా నియమించారు. రాజన్న సిరిసిల్ల ఎస్బీ విభాగం డీఎస్పీగా ఉన్న మహేష్ బాబును జగిత్యాల్ జిల్లా డీసీఆర్బీ ఫంక్షనల్ వెర్టికల్స్ డీఎస్పీగా బదిలీ చేశారు. డీజీపీ ఆఫీసులో పోస్టింగ్ కోసం వేచి చూస్తున్న వాసంశెట్టి మాధవిని కరీంనగర్ సీసీఆర్బీ ఏసీపీగా, కరీంనగర్ సీసీఆర్బీ ఏసీపీగా ఉన్న కాశయ్యను అదే కమిషనరేట్ పరిధిలోని సీసీఎస్ విభాగానికి బదిలీ చేశారు.

డీజీపీ ఆఫీసులో వెయింటింగ్ లో ఉన్న సర్వర్ మహ్మద్ ను రాజన్న సిరిసిల్లా జిల్లా డీసీఆర్బీ డీఎస్పీగా, సాయిని శ్రీనివాసరావును నిజామాబాద్ జిల్లా సీసీఎస్ ఏసీపీగా నియమించారు. నిజామాబాద్ సీసీఎస్ ఏసీపీగా ఉన్న జనపరెడ్డి విజయ సారధిని హైదరాబాద్ సిటీ సిట్ ఏసీపీగా బదిలీ చేశారు. డీజీపీ ఆఫీసులో పోస్టింగ్ కోసం చూస్తున్న మల్లయ్య బండ్లను ఖమ్మం టాస్క్ ఫోర్స్ ఏసీపీగా, రమేశ్ కొత్వాల్‌ను సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీగా నియమించారు. ప్రస్తుతం సస్పెన్షన్ లో ఉన్న ఏ యాదగిరిని వరంగల్ కమిషనరేట్ సీసీఎస్ క్రైమ్ ఏసీపీగా నియమించారు. డీజీపీ ఆఫీసులో వెయిటింగ్ లో ఉన్న కల్కోట గిరి కుమార్ ను సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీగా, హసీబుల్లాను సెబర్ సెక్యూరిటీ డీఎస్పీగా, మ్యానం మట్టయ్యను సూర్యాపేట డీసీఆర్బీ డీఎస్పీగా, జూపల్లి శివరామయ్యను కరీంనగర్ పీటీసీ డీఎస్పీగా నియమించారు. కరీంనగర్ పీటీసీ డీఎస్పీగా ఉన్న ఏ రాములును ములుగు డీసీఆర్బీ డీఎస్పీగా బదిలీ చేశారు.

ప్రస్తుతం సస్పెన్షన్ లో ఉన్న ఎన్ సుధీర్ ను కుమ్రంబీమ్ అసిఫాబాద్ డీసీఆర్బీ డీఎస్పీగా నియమించారు. వెయిటింగ్ లో ఉన్న శ్రవణ్ కుమార్ తోట సుబ్రమణ్యాన్ని రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ డీఎస్పీగా నియమించారు. డీజీపీ కార్యాలయంలో పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న బుసిరెడ్డి రవీంద్ర రెడ్డిని సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ ఏసీపీగా ట్రాన్స్ ఫర్ చేశారు. సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ కొణం నర్సింహులను మహబూబ్ నగర్ డీటీసీ డీఎస్పీగా బదిలీ చేశారు. మహబూబ్ నగర్ డీటీసీ డీఎస్పీగా పని చేస్తున్న ఎస్ మురళీ క్రుష్ణను సైబరాబాద్ ఈఓడబ్ల్యూ-2 ఏసీపీగా బదిలీ చేశారు.

# గృహ జ్యోతి' పేద ప్రజలకు వరం

## పభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, మార్చి 4: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకం అనేది పేదింటి ప్రజలకు ఒక వరమని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలోని ముదిరాజ్‌వాడలో గృహ జ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి పెంపు వంటి రెండు గ్యారెంటీలను అమలు చేయడం జరిగిందని అన్నారు. తాజాగా ప్రతి పేదింటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే పథకాన్ని నియోజకవర్గంలో ప్రారంభిం చడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగించుకునే విషయంలో 200 యూనిట్ల వరకు ఎవరు కూడ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ధర్మపురి పట్టణంలో ఎక్కడైనా విద్యు త్ స్థంభాలు అవసరం ఉంటే తన దృష్టికి తీసుక రావాలని ఆయన అన్నారు. ఇందు కోసం నిధులు మంజూరు చేయించి సమస్య పరిష్కరి స్తానని ఆయన తెలిపారు. ధర్మపురి పట్టణ ప్రజలకు తాగు నీరందించే విషయంలో నెలకొన్న సమస్య పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడటం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇందు కోసం ఒక కోటి నిధులు కూడ కేటయించడం జరిగిందని ఆయన అన్నారు. అతి త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కూడ అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. మిగిలి పోయిన గ్యారెంటీ పథకాల కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుక రావాలని ఆయన కోరారు. రాబోవు కాలంలో ధర్మపురి పట్టణ అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అనంతరం లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఆయన జీరో బిల్ అందించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ, ట్రాన్స్‌కో ఎస్‌ఈ సత్యనారాయణ, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి,



మండల తహసీల్దార్ కృష్ణచైతన్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఇందారపు రామయ్యాయ, కౌన్సిలర్లు వేముల నాగలక్ష్మి, జక్కు పద్మ, సంగనభట్ల సంతోషి, గరిగె అరుణ, కొంపల పద్మ, ట్రాన్స్‌కో డీఈఈ రాజరెడ్డి, ఏడీఈ సిందూర్‌శర్మ, ఏఈఈ రవి, పిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి:డిఎంహెచ్ఓ

- డోర్ టు డోర్ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లాలి.
- విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదు
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జెవిఎల్ శిరీష





**భద్రాద్రి కొత్తగూడెం, అక్షరం న్యూస్**

వైద్య ఆరోగ్య సిబ్బంది పల్స్ పోలియో పల్స్ పోలియో కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ జెవిఎల్ శిరీష అన్నారు. సోమవారం ఎర్రగుంట, చంద్రుగొండ, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని మద్దుకూరు, చంద్రుగొండ, గ్రామాల్లో నిర్వహిస్తున్న పల్స్ పోలియో డోర్ టు డోర్ కార్యక్రమాన్ని ఆమె అకస్మికంగా సందర్శించారు. ముందుగా చంద్రుగొండ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో ట్రాన్సిట్ పాయింట్ ను సందర్శించారు. అక్కడి నుంచి మద్దుకూరు గ్రామ శివారు అటవీ ప్రాంతంలోని మంగలబోడు గ్రామాన్ని సందర్శించి అక్కడున్న గిరిజన గొత్తికోయల ఇంటింటికి వెళ్లి పిల్లలందరికీ అందరికీ పల్స్ పోలియో చుక్కలు వేశారు. అనంతరం మద్దుకూరు గ్రామంలోని ఉప కేంద్రాన్ని పరిశీలించి అక్కడి నుంచి చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు గురించి రోగులను నుంచి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పల్స్ పోలియో రికార్డులను, ఆసుపత్రి ఫైల్స్ తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహమ్మారి పోలియోను తరిమివేయడంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పాత్ర కీలకమన్నారు. తమ విధుల్లో ఎక్కడ నిర్లక్ష్యం వహించకుండా డోర్ టు డోర్ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులు వివరాలు తెలుసుకుని చిన్న పిల్లలు ఉన్నట్లయితే వారి పేరు నమోదు చేసుకొని పోలియో చుక్కలు వేయాలన్నారు. అలాగే వివిధ రాష్ట్రాల నుంచి పనుల నిమిత్తం వచ్చిన వారిని సైతం గుర్తించి అక్కడికి వెళ్లి వారికి కూడా పోలియో చుక్కలు వేయాలన్నారు. అలాగే వైద్య సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలన్నారు. తమ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ, ఎర్రగుంట, మండలాల వైద్యాధికారులు డాక్టర్ కనకం తనూజా, ప్రియాంక, హెడ్ నర్స్ శోభ, ఫార్మసిస్ట్ లక్ష్మి, ఏఎన్ఎంలు బి సుశీల, రమణమ్మ, ఆశాలు పుణ్యావతి, అక్కులయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మార్పుపై క్లారిటీ ఇచ్చిన ఎమ్మెల్యే మాణిక్ రావు

**జహీరాబాద్ మార్చ్ 04అక్షరం న్యూస్**

జహీరాబాద్ శాసనసభ్యులు ఎమ్మెల్యే మాణిక్ రావు పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ రూమర్లను ఎమ్మెల్యే ఖండించారుకాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వస్తున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదు అన్నారు.రాజకీయంలో అడుగు పెట్టినప్పటినుండి బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని గతంలో 2014లో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓడిన 2019, 2023 లో తిరిగి నాపై నమ్మకం ఉంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా టికెట్టు ఇచ్చిన పార్టీని వదిలిపెట్టే ప్రసక్తే లేదని వెల్లడించారు.జహీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి మాజీ సీఎం కెసిఆర్,మాజీ మంత్రి హారీష్ రావు ఎంతో సహకరించారని తెలిపారు.జహీ రాబాద్ ప్రజలు, కార్యకర్తలు ఇలాంటి అవాస్తవలను నమ్మవద్దని తెలిపారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్

# రెండూ ఒక్కటే

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒక్కటేనని ప్రధాని నరేంద్ర మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రధాని మోడీ అన్నారు. సోమవారం ఆదిలాబాద్‌లో టీ-బీజేపీ తలపెట్టిన విజయ సంకల్ప సభకు ముఖ్య అతిథిగా మోడీ హాజరయ్యారు. నా కుటుంబ సభ్యులందరికి నమస్కారం అంటూ మోడీ తెలుగులో ప్రసంగం ప్రారంభించారు.కుటుంబ పార్టీలను నమ్ముకోవద్దని సూచించారు. కుటుంబ పార్టీల్లో ఉండేది రెండేనని.. ఒకటి దోచుకోవడం.. రెండు అబద్ధాలు అని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందన్నా కాంగ్రెస్ ఇప్పుడేం చేస్తోందని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మీరు తిన్నారు అంటే మీరు తిన్నారు అనుకుంటున్నారు అని సెటైర్ వేశారు. బీజేపీ రాకముందు ఆదివాసీ మహిళ భారత రాష్ట్రపతి అవుతోందని ఎవరైనా ఊహించారా అని ప్రశ్నించారు. ఆదివాసీ మహిళను రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీకే దక్కుతుందున్నారు. ఆదివాసీల ప్రగతి కోసం బీజేపీ సర్కార్ ఎంతో కృషి చేస్తోందన్నార

దేశ అభివృద్ధి కోసం వేల కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఇది ఎన్నికల సభ కాదని.. ఎన్నికలు తేదీలు ఇంకా ప్రకటించనే లేదన్నారు. దేశంలో ఈ రోజు వికాస ఉత్సహం జరుగుతోందని.. 15 రోజుల్లోనే రెండు ఐఐటీలు, ఓ ట్రిపుల్ ఐటీ, ఒక ఐఐఎస్, పలు రైల్వే, రోడ్డు పనులు ప్రారంభించామని తెలిపారు. 15 రోజుల్లోనే ఆత్మనిర్భర్ భారత్ నుండి వికసిత్ భారత్ వైపు అడుగులు వేశామన్నారు. మీరందరూ వికసిత్ భారత్ కోసం రావడం సంతోషంగా ఉందన్నారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లడమే నా లక్ష్యమని మోడీ స్పష్టం చేశారు. ఆదివారం కేంద్రమంత్రులు, అధికారులతో కేబినెట్ భేటీ నిర్వహించానని.. ఈ భేటీలో ఎన్నికల గురించి కాకుండా వికసిత్ భారత్‌పైనే చర్చించామన్నారు. ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్.. మళ్లీ బీజేపీకి ఓటేయాలని ఈ సందర్భంగా మోడీ విజ్ఞప్తి చేశారు.

## డెయిరీ రంగాన్ని ఉన్నతంగా

# తీర్చిదిద్దుతాం

**హైదరాబాద్, మార్చి 4 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో డెయిరీ రంగాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం మాదాపూర్ హైటెక్ ప్రాంగణంలో 50వ పాడిపరిశ్రమ సదస్సు-2024ను 2024) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు అధిక నిధులు కేటాయించామన్నారు. పాడి రంగం అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

## ఇస్రో చీఫ్ సోమనాథ్‌కు క్యాన్సర్

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రో చీఫ్ సోమనాథ్ క్యాన్సర్ బారిన పడ్డారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. ఆదిత్య-ఎల్ 1 లాంచ్ రోజున తనకు క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ అయినట్లు ఇస్రో చీఫ్ తెలిపారు

తార్మాక్ మీడియా హౌస్‌కి ఇచ్చిన మలయాళ ఇంటర్వ్యూలో ఇస్రో చీఫ్ సోమనాథ్ మాట్లాడుతూ.. చంద్రయాన్-3 మిషన్ ప్రయోగ సమయంలో కొన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తాయని సోమనాథ్ తెలిపారు. అయితే, ఆ సమయంలో క్యాన్సర్ ఉందనే విషయం తనకు స్పష్టంగా తెలియదని, దాని గురించి స్పష్టమైన అవగాహన కూడా లేదని చెప్పుకొచ్చారు. ఆదిత్య ఎల్-1 మిషన్ ప్రయోగించిన రోజు ఉదయం వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు చెప్పారు. అప్పుడే క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందని వివరించారు. ఈ విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, సహోద్యోగులు షాక్‌కు గురైనట్లు సోమనాథ్ చెప్పుకొచ్చారు.ఆపరేషన్ చేయించుకోవాలని వైద్యులు సూచించినట్లు చెప్పారు. శస్త్రచికిత్సతోపాటు కీమోథెరపీ కూడా చేయించుకున్నట్లు తెలిపారు. ఈ వ్యాధి బయటపడిన తర్వాత తొలుత కాస్త కంగారు పడినట్లు చెప్పారు. అయితే క్యాన్సర్‌కు చికిత్స ఉందన్న విషయంపై ఇప్పుడు పూర్తి అవగాహన వచ్చిందన్నారు. ప్రస్తుతం క్యాన్సర్ నుంచి పూర్తిగా కోలుకున్నట్లు వెల్లడించారు.

# వరంగల్‌లో విషాదం..

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం మోత్యా తండాలో విషాదకర ఘటన చోటు చేసుకున్నది. విద్యుదాఘాతంతో ముగ్గురు యువకులు మృతి చెందారు. మృతులను దేవేందర్, రవి, సునీల్‌గా గుర్తించారు. మరో యువకుడికి తీవ్ర గాయాలు కాగా వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంలో ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు కరెంట్ షాక్‌తో విషాదం అలుముకున్నది. మంగళవారం దుర్మమ్మ పండుగ నేపథ్యంలో ఏర్పాట్లు చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలినట్లు సమాచారం. ఈ క్రమంలో సంఘటనా స్థలంలోనే దేవేందర్ మృతి చెందాడు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలించగా.. ఇద్దరు చికిత్స పొందుతూ మృతి చెందారు. పండుగకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ముగ్గురు యువకులు ప్రాణాలు కోల్పోవడంతో గ్రామంలో విషాదం అలుముకున్నది.

# రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి ముందుకు

ఆదిలాబాద్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణ వైఖరి ఉంటే రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలుగుతుందని సీఎం రేవంత్ రెడ అన్నారు. కేంద్రంతో ఎలాంటి ఘర్షణ వాతావరణానికి వెళ్లబోమని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి ముందుకు వెళ్తామని చెప్పారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలన్నారు. ఆదిలాబాద్‌లో 800 మెగావాట్ల ఎన్టీపీసీ రెండో విద్యుత్ కేంద్రాన్ని ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. అదేవిధంగా రూ.7వేల కోట్ల విలువైలన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధికి సహకరించిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని రాకను 4 కోట్ల మంది ప్రజలు స్వాగతిస్తున్నారు.ఎన్టీపీసీకి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు. ఎన్టీపీసీ పవర్ ప్రాజెక్టు 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాల్సి ఉంది. కానీ 1600 మెగావాట్లకు పరిమితిమైందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధికి పెద్దన్నలా ప్రధాని మోదీ సహకరించాలని కోరారు. హైదరాబాద్ మెట్రోకు, మూసీ నది అభివృద్ధికి కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో స్కైవేల నిర్మాణానికి రక్షణ శాఖ భూములు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.కాగా, తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని ప్రధాని మోదీ అన్నారు. ఎన్‌టీపీసీ రెండో యూనిట్ ప్రారంభించామని చెప్పారు. దీంతో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తుందని వెల్లడించారు. పేదలు, దళితులు, ఆదివాసీల అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గత పదేండ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు.



# ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

**రౌడి షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్, కేడీలు, డిసీలు సత్ప్రవర్తనతో మెలగాలి**
**నేర ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు...**
**గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్.**





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 4/అక్షరం న్యూస్:**

రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) ఆదేశాల మేరకు డిసిపి పెద్దపల్లి చేతన ఐపిఎస్.,పర్యవేక్షణలో ఏసిపి గోదావరిఖని ఆధ్వర్యం లో ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గోదావరిఖని వన్ టౌన్ ఆధ్వర్యంలో సోమవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు,సస్పెక్ట్ షీటర్లకు,కేడీలకు,డిసీలకు గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ కౌన్సిలింగ్ నిర్వహించారు.రౌడీలు,సస్పెక్టెడ్ షీటర్లు,కేడీలు,డిసిలు వారి జీవన విధానంతో పాటు,ప్రస్తుత వారి కుటుంబం స్థితిగతు లను గురించి అడిగి తెలుసుకుని, గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారు నేర ప్రవృత్తిని వీడి మంచి ప్రవర్తనతో జీవించాలన్నారు.

ఈ సందర్భంగా ఏసీపీ రమేష్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు,ప్రజల స్వేచ్ఛ, హక్కులకు భంగం కలిగిస్తూ వారిపై దాడులకు పాల్పడితే సహించేది లేదని,తీరు మారకపోతే చట్టరీత్యా కఠిన చర్యలుతీసుకుంటామని షీటర్లపై పిడి యాక్ట్ పెట్టేందుకు సైతం వెనకాడమన్నారు.ప్రతి 6 నెలలకు ఒక్కసారి చెడు ప్రవర్తన కలిగిన వారిని బైన్డోవర్ చేయడం వలన వారి పై పోలీస్ నిఘా ఉంటుంది కాబట్టి వారి కదలికలు, ప్రవర్తన గురించిన విషయాలు తెలుసుకొవడం జరుగుతుంది.బైండొవర్ కాలంలో ఏదైనా నేరం కు పాల్పడినట్లు అయితే జరిమానా తో పాటు గా జైలు శిక్ష కూడా పడడం జరుగుతుంది లేదా 2 లక్షల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుంది.

గోదావరిఖని ఒకటో పట్టణ ప్రాంత పరిధిలో గల రౌడీషీటర్లు ప్రతినెల 1వ తారీఖు,16వ తారీఖు లోపల పోలీస్ స్టేషన్ కు తప్పనిసరి హాజరు కావాలన్నారు.

ఎవరైనా గాని క్రిమినల్ కేసులో గాని భూ వివాదాలలో గాని సివిల్ కేసులలో తలదుర్చినట్లయితే వారి మీద చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయబడును.ఎవరు మీదనైతే రౌడీ షీటర్స్ కానీ ఉంటాయో వారు భవిష్యత్తులో సత్ప్రవర్తన కలిగి ఉండి ఎటువంటి వివాదాల గాని ఎటువంటి కేసులలో గాని లేకపోతే వారి మీద గల సీట్లను తీసివేయుటకు ఆస్కారం ఉంటుందికొందరు రౌడీషీటర్స్,సస్పెక్ట్ షీటర్లు వారికి తెలియకుండానే కొన్ని తీవ్రమైన నేరాలలో పాల్గొనడం జరుగుతుంది దాంతో వారి కుటుంబ సభ్యులు భార్య పిల్లలు తీవ్రమైన బాధను అనుభవించుచున్నారు కావున ఎటువంటి క్షణికావేశంలో గానీ ప్రలోభాలకు లోనై గాని కేసులలో,నేరాలలో పాలుపంచుకోకండి అని తెలియజేశారు.ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో మెలగాలి,చట్టవిరుద్ధంగా పని చేసే వారి పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తామని,సమాజానికి హాని కలిగించే విధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.

ఈ కార్యక్రమంలో జీడికే వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి,
సీఐ- 2 రవీందర్,ఎస్సైలు సమ్మయ్య,సుగుణాకర్ క్రైమ్ టీం సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెండో విడత గొర్రెలపంపిణీనీ నగదు బదిలీ ద్వారా పంపిణీ చేయాలి.

**జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరికి మధుకర్.**



**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ మార్చి 04 అక్షరం న్యూస్ /**

పట్టణ కేంద్రంలో నర్సంపేట శాసనసభ్యులు మాధవరెడ్డి కి ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా రెండో విడత గొర్రెల పంపిణీని నగదు బదిలీ ద్వారా అమలు చేయాలని గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం (జిఎంపిఎస్) వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణ కేంద్రంలో నర్సంపేట నియోజకవర్గం శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కి గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం (జిఎంపిఎస్) ఆధ్వర్యంలో రెండో విడత గొర్రెల పంపిణీ నీ నగదు బదిలీ ద్వారా పంపిణీ చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా పరికి మధుకర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో 80వేల మంది గొల్ల కురుమలు డీడీలు తీసి సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇప్పటి వరకు గొర్రెలు పంపిణీ చేయకపోవడంపై ఆందోళన చెందుతున్నారని వారు అన్నారు. ఒక్క డీడీకి 43,750 రూపాయలు చొప్పున డీడీలు తీసి గొల్లకురుమలు అప్పుల పాలయ్యారని గత ప్రభుత్వం వారిని పట్టించుకున్న పాపాన పోలేదు. డీడీలు కట్టడానికి మిత్తిలకు తెచ్చి బంగారం కుదరపెట్టి గొల్ల కురుమలు ఇబ్బందులు పడుతున్నారు. కట్టిన డబ్బులకు మిత్తిలు పెరుగుతున్నాయి తప్ప గొర్రెలు పంపిణీ చేస్తామని మాత్రం ప్రభుత్వం స్పందించడం లేదు. అనేక దఫాలుగా అధికారులను కలిసినప్పటికీ ప్రయోజనం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. డీడీలు కట్టిన వారు అప్లికేషన్ పెట్టుకోండి డబ్బులు రిటన్ ఇస్తామని చెప్తున్నారు. డబ్బులు కట్టి సంవత్సరలు గడుస్తున్నాయి. వాటికి మిత్తిలు చాలా పెరిగాయి. ఇప్పుడు డబ్బులు రిటన్ ఇస్తే గొల్ల కురుమల ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండో విడత మిగిలిన గొల్లకురుమల అందరికీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా రెండు లక్షల రూపాయలతో ఎలాంటి అవకతవకలు లేకుండా నగదు బదిలీ ద్వారా పథకాన్ని అమలు చేయాలని వారు ఎమ్మెల్యేను కోరారు.అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్పందించి మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు.లి ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జక్క రవి,నాంచారి కుమారస్వామి,భాషబోయిన శ్రీను,జక్క వెంకన్న,ఆవుల రాములు,తోటకూరి రాజయ్య,వల్లే రవి,తోగరు కుమార్,బత్తిని మల్లయ్యతదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పన ప్రాధాన్యత అంశంగా ప్రభుత్వం చర్యలు

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలి**
**-సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి- 04 అక్షరం న్యూస్**

ఉపాధి కల్పన ప్రధాన అంశంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించు కుంటూ ప్రజలకు మరింత ఉపాధి అవకాశాలు లభించేలా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యూనియన్ బ్యాంక్ సిఎస్ఆర్ నిధులతో మహిళా సంఘాలకు చేపట్టిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. యూనియన్ బ్యాంక్ సిఎస్ఆర్ నిధులతో జిల్లాలో మహిళా సంఘాలలో కుట్టు మిషన్ శిక్షణ పొందిన నలుగురు మహిళలకు ఒక్కొక్కరికి సుమారు 25 వేల రూపాయల విలువ చేసే హై స్పీడ్ కుట్టు మిషన్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు ఉపయోగపడే విధంగా హై స్పీడ్ కుట్టు మిషన్ ను అందిస్తున్నామని, దీని ద్వారా రోజు మరింత వేగంతో పని చేసి ఎక్కువ బట్టలు కుట్టవచ్చని కలెక్టర్ తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన యూనియన్ బ్యాంక్ ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. కుట్టు మిషన్ల ద్వారా ఒక మహిళ ఆర్థిక స్థితిగతులు మారడంతో పాటు వారి కుటుంబంలో, వారి ఇంట్లో పిల్లల జీవితాలలో సైతం మంచి మార్పులు వస్తాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో ఉన్న పారిశ్రామికవేత్తలు, బ్యాంకర్లు సి.ఎస్.ఆర్ నిధులతో మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని, ప్రజలకు ఉపాధి కల్పించడమే ప్రాధాన్యత అంశంగా బ్యాంకర్లు, పారిశ్రామికవేత్తలు సంయుక్తంగా కృషి చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. యువతకు ఉపాధి సాధించేందుకు అవసరమైన నైపుణ్యాలు శిక్షణ అందించేందుకు త్వరలో టాస్క్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ప్రతి మండలంలో కుట్టుమిషన్ల శిక్షణ పొందిన మహిళలకే జిల్లాలోని పాఠశాలలో చదివే విద్యార్థుల యూనిఫారం కుట్టే ఆర్డర్ అందిస్తామని అన్నారు. మహిళా ఆర్థిక సాధికారత దిశగా ఈరోజు మొదటి అడుగు వేసామని, దీనిని సద్వినియోగం చేసుకుంటూ మహిళలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం ఆర్.బీ.ఐ. ద్వారా జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతపై నిర్వహించిన క్విజ్ పోటీలలో విజేతలుగా నిలిచిన జడ్పీహెచ్ఎస్ పెద్దపల్లి విద్యార్థి తాజ్ బేగ్, జడ్పీహెచ్ఎస్ ధర్మారం విద్యార్థిని జి.సాత్వీక, జడ్పీహెచ్ఎస్ రాగినేడు విద్యార్థిని కే.నందిని లను కలెక్టర్ అభినందిస్తూ 2 వేల రూపాయల చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ డిజిఎం అపర్ణా రెడ్డి, ఎల్.డి.ఎం. వెంకటేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ**
**-సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -04 అక్షరం న్యూస్**

ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ప్రజల అర్జీలను స్వీకరించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ,లి ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామ పంచాయతీ సర్పంచ్ జి.కావేరి మన ఊరు మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన పనులకు ఉన్న పెండింగ్ బిల్లులు ఎంబి రికార్డులు నమోదు చేసి త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి, నీటిపారుదల శాఖకు రాస్తూ వెంటనే ఎంబి రికార్డుల్లో నమోదు చేసి బిల్లులు రూపొందించాలని అదనపు కలెక్టర్ సూచించారు.రామగిరి మండలం చందనా పూర్ గ్రామ పంచాయతీకి చెందిన కే. ఓదేలు సింగరేణి కంపెనీ చందనాపూర్ లోని ఎస్.సి. కాలనీని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లిస్ట్ లో తనకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేసి నష్టపరిహారాన్ని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మంథని రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా రవాణా చేస్తున్న సుమారు 25 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్ పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 4/అక్షరం న్యూస్:**

రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాసులు .ఐపీఎస్., (ఐజీ) ఆదేశాల మేరకు రాత్రి సమయంలో గోదావరిఖని 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి చుట్టప్రక్కల ప్రాంతాల నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేసి పిడియస్ బియ్యన్ని అక్రమ రవాణా చేస్తున్నరనే నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం టాస్క్ ఫోర్సు సిబ్బంది శ్రీనివాస్, ప్రకాష్,అఖిల్లోద్దీన్,మల్లేష్ లు కలిసి కళ్యాణ్ నగర్ వద్ద తనిఖీ నిర్వహించి %ూా 15ూా% 1957 టాటా %ూజజు% ట్రాలీ ను ఆపి తనిఖీ చేయగా బ్యాగ్ లలో నింపి ఉన్న పిడియస్ రైస్ సుమారు 25 క్వింటాళ్ల గుర్తించి వాటిని స్వాధీన పరుచుకొని ట్రాలీ లో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోని తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖని 1టౌన్ పోలీస్ స్టేషన్ వారికీ అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు.

**పట్టుబడిన వారి వివరాలు.**

1) చింతల రాజేందర్ తండ్రి పుల్లయ్య, 30 వయసు , బుడిగె జంగం,ఎన్టీఆర్ నగర్, మంచిర్యాల.
2) చిప్పకుర్తి ప్రవీణ్ తండ్రి లింగయ్య,వయసు,22 ఎన్టీఆర్ నగర్, మంచిర్యాల.

# కారు దిగి చేయిని అందుకున్న బిఆర్ఎస్ కార్పోరేటర్లు నగర మేయర్

**మేయర్ అనిల్ కుమార్ తో పాటు 18 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్లో చేరిక.**
**ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పిన మంత్రి శ్రీధర్ బాబు**
**తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా మున్సిదాస్.**








**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 4/అక్షరం న్యూస్:**

గత కొద్ది రోజులుగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన రామగుండం కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ తో పాటు 18 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో మంతనాలు జరుపుతూ సన్నిహితంగా ఉంటున్నారని వార్తలు రావడం వారు చేరుతలేరని బిఆర్ఎస్ ఖండించిన నేపథ్యంలో ఎట్టకేలకు వారందరూ బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ మేయర్ తో పాటు 18 మంది బీ(టి)ఆర్ఎస్ కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,నాయకులు సోమవారం గాంధీభవన్లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నాయకత్వంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి,ఐటీ పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావు ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారందరికీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జి శ్రీ దీపా దాస్ మున్షి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.వారితో పాటుగా కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# ఇంటి పన్నులు చెల్లించండి పట్టణ అభివృద్ధికి సహకరించండి



**పెద్దపల్లి టౌన్ మార్చి 04 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణ ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు నల్లా బిల్లులు మరియు ట్రేడ్ లైసెన్సులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ గారు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఇంటి పన్ను బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ పై 90% రాయితీ ఇచ్చినందున పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మేనేజర్ శివప్రసాద్ బిల్ కలెక్టర్ రాజేందర్ పాల్గొన్నారు

# భర్త చేతిలో భార్య దారుణ హత్య

**పెద్దపల్లి రూరల్ మార్చి 4 అక్షరం న్యూస్**



కట్టుకున్న మొగుడే భార్యను కడతేర్చి కాలయముడయ్యాడు పెద్దపల్లి మండలం రంగాపూర్ లో సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కలబోయిన కౌసల్యను ఆమె భర్త కొమురయ్య హతమార్చాడు.సమాచారం అందుకున్న బసంతనగర్ ఎస్ఐ స్వామి సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబ కలహాల వల్లే హత్య జరిగినట్లు గ్రామస్తులు తెలియజేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఆల్ ఇండియా యూనిటీ మహాసభలు ఖమ్మంలో ప్రారంభం...







ఖమ్మం/ తల్లాడ మార్చి 4 (అక్షరంన్యూస్)

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఆల్ ఇండియా యూనిటీ మహాసభలు ఖమ్మం లో మార్చి 4వ తేదీన (డి వీకే,భాస్కర్ నంది నగర్) భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రారంభమైనాయి.

ఈ సందర్భంగా మొదటి రోజు మహాసభల ప్రారంభ సూచకంగా అరుణ పతాకాన్ని పిసిసి సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ కార్యదర్శి సుభాష్ దేవ్ ఆవిష్కరించారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపందా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుఆహ్వానం పలికారు. రుణోదయ సాంస్విక సమైక్య కళాకారులు ఓ అరుణ పతాకమా చే గోనుమా రెడ్ సెల్యూట్, బాంబు ల వర్షం కురిసినా బారు పిరంగలు మోగిన ఎ తిన జండా దించకోయ్ అరుణ పతాకకు జై పాటలు పాడారు. మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది వడ్డెల్లి కృష్ణమూర్తి సందేశం ఇచ్చారు. ప్రతినిధులకు స్వాగతం పలికారు ఈ సందర్భంగా మహాసభలకు హాజరైన జర్మన్ కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్ పి డి నాయకులు సుష ప్రసంగిస్తూ ప్రపంచంలో సంప్రదాయ సామ్రాజ్యవాద దేశాలు ఉన్నాయనీ, వీటికి వ్యతిరేకంగా పోరాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న భారతదేశ పరిస్థితులను విశ్లేషిస్తూ వాటిని మార్చుకొని ఒక పార్టీగా మాసులైన్ గా ఏర్పడటం అభినందనియమన్నారు. ఇదే భారతదేశానికి మంచి మార్పుగా విశ్లేషించారు. అంతర్జాతీయ ఉద్యమానికి కూడా చాలా ఉపయుక్తం అవుతున్నదన్నరు నేపాల్ కమ్యూనిస్టు పార్టీ (మసాల్) కేంద్ర నాయకులు ఠాగూర్ కనాల్ మాట్లాడుతూ, మూడు విప్లవ పార్టీలు కలిసి ఒకే విప్లవ పార్టీగా ఏర్పడటం అంతర్జాతీయ ముఖచిత్రంలో కూడా ఇది ఫస్తున్నదనారు.

ఇరుదేశాలలోప్రజలు, మహిళలపై దౌర్జన్యాలు అత్యాచారాలు జరుగుతున్నాయని అన్నారు. ఒకే మతం ఒకే సంస్కృతి పోతున్నదని అన్నారు. భారత్లో ని బహుళ విధానం స్థానంలో ఒకే మతం ఒకే నేషన్ తీసుకురావడానికి ఆర్ఎస్ఎస్ బిజెపి పనిచేస్తున్నది అన్నారు. నేపాల్ లో రాజ్య వ్యవస్థ పోయి గణతంత్ర వ్యవస్థ వచ్చిందని అది ఇంకా ప్రజాస్వామ్యం వైపు ప్రయాణం పూర్తి కాలేదు అన్నారు. మళ్లీ నేపాల్ లో నిరంకుశ రాచరికం పునరుద్ధరణ కోసం ఓడిపోయిన పాలకులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.భరత్ లో ఆర్ఎస్ఎస్ నిరం కుశత్వన్ని నెలకొల్పటానికి ధర్మం పేరు మీద ప్రయత్నిస్తున్నారు. ఇరుదేశాలలో గణతంత్ర రాజ్యాలను నిర్మూలన చేసి, నిరంకుశ రాజ్యాలను తేవాలని పాలకులు ప్రయత్నిస్తున్నారన్నారు. వీటికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీలు ఐక్య పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రీలంక నుండి శ్రీలంక కమ్యూనిస్టు పార్టీ సందేశాన్ని పంపారు. యూనిటీ కమ్యూ నిస్ట్ పార్టీ నాయకులు మురుగేషన్ పరస్రామన్ ప్రసంగించారు. అదేవిధంగా సిపిఐ ఎంఎల్ రెడ్ ఫ్లాగ్ నాయకులు సందేశం ఇచ్చారు. జర్మమన్ కమిషనర్ పార్టీ నాయకులు మహాసభలో పాట పాడారు. అదేవిధంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు అమరవీరులను గానం చేశారు.మహాసభలు ప్రారంభానికి ముందుగా ప్రతినిధులు అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. మాసాల వేదిక మీద యూనిటీ మహాసభల ఆర్గనైజింగ్ నాయకులు ప్రదీప్ సింగ్ ఠాగూర్, పోటి రంగారావు, సుభాష్ దేవ్, సంజయ్ సింగ్ వి, దేవత శర్మ కే రమా,కేజీ రామచందర్, రిషి, కెచ్చేలా రంగయ్య, గోకినేపల్లి వెంకటేశ్వరరావు, దినేష్ గోహైన్, అలెక్, తదితరులు వేదిక మీద ఆసిన్ లైనారు. మహాసభ హాలు నినాదాలతోకూడిన ఫ్లెక్సీలతో అలరించారు.

## వలస కూలీలకు పోలియోటీకాలు

### వేసిన తల్లాడ ఆరోగ్య సిబ్బంది...





ఖమ్మం/ తల్లాడ మార్చి 4 (అక్షరంన్యూస్)

మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల నుంచి మిరప కోతల నిమిత్తం తల్లాడ మండలానికి వచ్చిన వలస కూలీలకు తల్లాడ మండల వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో సోమవారం పోలియో చుక్కలు వేశారు.తల్లాడ మండలంలోని వలస కూలీలు ఇటుక బట్టీలు, తదితర ప్రాంతాల్లో ఉన్నా చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేశారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు ఇంటింటికి తిరిగి ఇంకా ఎవరైనా ఇంటి లోపల పోలియో చుక్కలు వేయించుకొని పిల్లలను గుర్తించి వారికి ఇంటి వద్దనే పోలియో చుక్కలు వేశారు. సుమారు 1063 గృహాలను సందర్శించి 173 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు అధికారులు తెలిపారు. ప్రతి ఒక్కరూ చుక్కలు వేయించుకొని అంగవైకల్యాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు ప్రారంభించిన ఎంపీపీ



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 04 అక్షరం న్యూస్:

రామగిరి మండలం బేగంపేట గ్రామంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఈ జి స్ పథకం ద్వారా మంజూరి అయినా నిధులతో సోమవారం గ్రామంలోని ఎస్సీ కాలనీ ( బాపురావుపల్లె ) లో సిసి రోడ్లు పనులను ప్రారంభించిన రామగిరి మండల ఎంపీపీ ఆరెల్లి దేవక్క – కొమురయ్య గౌడ్.. ఈకార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న,బేగంపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కల్వల శంకర్ , సీనియర్ నాయకులు సందెల కుమార్ , సుద్దాల కొమురయ్య , తీగల రాజమల్లు , కొత్తూరి మోహన్, గంధం రమేష్, తల్లపెల్లి కుమార్, సుద్దాల కిరణ్ , యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఊదరి కుమార్, శ్యామ్, రంగం దశరథం కందుకూరి నవీన్, తంగళ్ళపల్లి హరీష్ , సుద్దాల అక్షిత్ బాపురావు పల్లె కాలనీవాసులు పాల్గొన్నారు .

## దరఖాస్తుల పక్రియను వేగవంతం చేయాలి.



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 4 /అక్షరం న్యూస్ :/

ఈనెల 1 నుండి చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ లో ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం తాహసీల్దార్ కార్యాలయంలో ధరణి పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించి తగు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ నిర్దేశిత సమయంలోగా దరఖాస్తుల ప్రకారం రికార్డులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలన్నారు మండలాల పరిధిలో ధరణి మాడ్యూల్ ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల వారీగా వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు ఆర్ఐలు డీటీలతో కూడిన బృందం అర్జీదారుల భూములను పరిశీలించి రికార్డులో ఉన్న వాటిని సరిపోల్చుకొని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ తాహసీల్దార్ రాంప్రసాద్ ఆర్ఐ లు క్రాంతి ప్రసాద్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నియామక పత్రాలను అందుకున్న గురుకుల లెక్చరర్స్...

ఖమ్మం/ తల్లాడ మార్చి 4 (అక్షరంన్యూస్)

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గురుకుల లెక్చరర్స్ ఉద్యోగాలు సాధించిన తల్లాడ మండల లెక్చరర్స్ కు సోమవారం నియామక పత్రాలను అందుకున్నారు. హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తల్లాడ మండలానికి చెందిన పలువురు ఉద్యోగులు నియామక పత్రాలను అందుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేతులమీదుగా పత్రాలను అందుకోవటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఉన్నారు.



# మోడీకి హ్యాట్రిక్ అవకాశం లేదు..

పేదరికానికి కారకులుపాలకులే..
కమ్యూనిజమే నిజమైన ప్రత్యామ్నాయం..
ఖమ్మం సహా, ఐదింటిలో ఏదోఒకస్థానంనుంచి పోటీ...
సి.పి.ఐ పార్లమెంటరీ సదస్సులో కూనంనేని



ఖమ్మం/ తల్లాడ మార్చి 4 (అక్షరంన్యూస్)




దేశంను అన్ని రంగాలలో వెనుకబాటు

తనానికి గురిచేసిన మోడీ మూడోసారి ప్రధాని అయ్యే అవకాశం లేదని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. రాముడు, మతం

వేరని పాలన పై ప్రజల అభిప్రాయం వేరని ఆయన స్పష్టం చేశారు. రామ భక్తులందరూ బీజేపీ కార్యకర్తలుకదన్న విషయాన్ని బీజేపీ ఆర్. ఎస్. ఎస్లు తెలుసుకోవాలన్నారు. ఖమ్మం పార్లమెంటరీ స్థాయి సి.పి.ఐ సదస్సు సోమవారం స్థానిక ఎం. బి. గార్డెన్స్ జరిగింది. సి.పి.ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అహుతులను వేదిక మీదకు ఆహ్వాంచగా కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్పాషా అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మోడీ పాలనలో పేదలు మరింత పేదలవుతున్నారని పాలకులు మాత్రం దేశ ఆర్థిక పరిస్థితిపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. మారిన జీవన పరిస్థితులలో నెలకు రూ.20 వేలు ఖర్చు చేయగలిగేవారు కూడా పేదలేనని ఆయన తెలిపారు. ప్రజల మధ్య అగాదాలు సృష్టించే ప్రయత్నం బీజేపీ చేస్తున్నదని హిందూ మతం బీజేపీతో రాలేదని బీజేపీ ఓటమి తర్వాత పోదని బీజేపీ అనుబంధ మతసంస్థలు ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నాయన్నారు. ఉత్తర భారతదేశంలో మోడీ ప్రభ మసక బారుతుందని అనేక రాష్ట్రాలలో ఇండియా కూటమి పక్షాల మధ్య అవగాహ కుదరడంతో బీజేపీ బెదరింపులకు పాల్పడుతుందని సాంబశివరావు తెలిపారు. రామాలయం నిర్మించినా ఏటా 2 కోట్ల ఉద్యోగాలివ్వలేదని, రైతులకు గిట్టుబాటు ధర లభించలేదని, కార్మికులకు హక్కులు దక్కలేదని దీనితో మోడీ ఏమిచేశారని ప్రశ్న ఉద్భవిస్తుందని అదే మోడీ ఓడిస్తుందన్నారు. నితీష్ కుమార్ తిరిగి ఎన్డీఏలో చేరిన తరువాత బీహార్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని మిగిలిన ఉత్తరాధి రాష్ట్రాలలో గత ఎన్నికలలో వచ్చిన ఫలితాలు మళ్ళీ బీజేపీకి రాబోవన్నారు. తెలంగాణలో బి.ఆర్. ఎస్ ఓటమి తర్వాత మరింత బలహీనపడింది. సెంట్ మెంట్ పునాదులపై గెలిచిన టి.ఆర్.ఎస్. సెంటిమెంట్తో పాటు క్యాడర్ కూడా పోయిందన్నారు. రానున్న పార్లమెంట్ఎన్నికల్లో ఖమ్మం, నల్లగొండ, భవనగిరి, వరంగల్, పెద్దపల్లి స్థానాలలో ఏదొక

స్థానాన్ని కేటాయంచాలని కాంగ్రెస్కు ప్రతిపాదించామని ఏదో ఒక స్థానాన్ని కేటాయించాలని కోరుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కమ్యూనిస్టులు బలంగా వుండి టి.ఆర్.ఎస్.పై పోరాడిన చోట దక్కిందని, ఇప్పటికీ కమ్యూనిస్టులు బలంగా ఉన్నారన్న వాస్తవాన్ని గ్రహించాలన్నారు. గెలుపు ఓటములను బేరేజ్ వేసే క్రమంలో కొన్ని సందర్భాలలో ఓట్లు తగ్గిఉండవచ్చు కాని కమ్యూనిస్టుల పునాదులు బలంగానే ఉన్నాయని సాంబశివరావు తెలిపారు. బి.ఆర్.ఎస్, బీజేపీలను మరోసారి ఓడించాలంటే కాంగ్రెస్ కమ్యూనిస్టులతో కలిసి పోటీ చేయక తప్పదన్నారు. సంస్థాగత నిర్మాణం పై దృష్టి సారించాలని బలమైన శాఖల నిర్మాణం జరగాలన్నారు. రానున్న ఎన్నికల్లో మతోన్మాద ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులను ఓడించాలని సాంబశివరావు పిలుపు నిచ్చారు. సి.పి.ఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తదితరులు ప్రసంగించగా ఈ సదస్సులో సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్చైర్మన్ మహ్మద్ మౌలానా, కార్యవర్గసభ్యులు బి. అయోధ్య, సి.పి.ఐ ఖమ్మం జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితిసభ్యులు మిర్యాల రంగయ్య, జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, ఏపూరి లతాదేవి, మున్నాలక్ష్మికుమారి, సరెడ్డి పుల్లారెడ్డి, కె.సారయ్య, కల్లూరి వెంకటేశ్వరరావు, కొండపర్తిగోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మార్చి 4 అక్షరం న్యూస్: మూగజీవాలపై పలు రకాల వ్యాధులు దాడి చేస్తూ ఉంటాయి. ముఖ్యంగా పశువులకు వైరస్ ద్వారా వ్యాపించే గాలికుంటు వ్యాధి కారణంగా ఉత్పాదక శక్తి తగ్గుతుంది. ఫలితంగా రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఇంగ్లీషులో ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ గా పేర్కొనే గాలికుంటు వ్యాధి బారిన పడిన పశువులకు సరైన చికిత్స విధానాలు పాటించి కాపాడుకునే అవకాశముంది. ఈ నేపథ్యంలో కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామంలో పశువులకు గాలిగుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, సిబ్బంది పాష మరియు గోపాల మిత్రులు పంజాల సురేష్, మూడెత్తుల సదయ్య యాదవ్ మరియు గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు



## ఎన్హెచ్ఆర్సి వార్షికోత్సవ సభలో డ్యాగల శ్రీనివాస్కు సన్మానం




వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ మార్చి 4 అక్షరం న్యూస్/

హైదరాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని కాలేజీ ఆఫ్ టెక్నాలజీ ఆడిటోరియంలో రాష్ట్ర అధ్యక్షులు ఐలినేని శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ హెచ్ ఆర్ సి) వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ను నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ పి. సంపత్ కుమార్ షీల్డ్ తో పాటు మెమోంటో ఇచ్చి సత్కరించారు. ఈసందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ

నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ హెచ్ ఆర్ సి) వార్షికోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ అధ్యక్షులు డాక్టర్ పి సంపత్ కుమార్ చేతుల మీదుగా షీల్డ్, మెమోంటోతో సన్మానం చేయడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సేవా కార్యక్రమాలతో పాటు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. అదే విధంగా వరంగల్ జిల్లాతో పాటు వరంగల్ ఉమ్మడి జిల్లాలు అయిన హన్మకొండ, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, జనగామ జిల్లాలలో ఎన్ హెచ్ ఆర్ సి కమిటీని ఆర్గనైజింగ్ సభ్యులతో బలోపేతం చేసేందుకు తన కృషి చేస్తానని తెలిపారు. నన్ను గుర్తించి సన్మానం చేసినందుకు గాను జాతీయ అధ్యక్షులు సంపత్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు ఐలినేని శ్రీనివాస్ రావు కు డ్యాగల శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నాగరాజు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరి రవి కుమార్, జిల్లా కార్యదర్శి పసుల అశోక్ కుమార్, జిల్లా యూత్ వింగ్ కన్వీనర్ కొడకండ్ల శ్యామ్ సుందర్, నర్సంపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు మోడెం మౌనిక లతో పాటు వివిధ జిల్లాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడుతా....

- ఏర్పాటుకు నా శక్తి మేర కృషి చేస్తా...
- వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్..



ఖమ్మం/ వైరా మార్చి 4 (అక్షరంన్యూస్)

జూలూరుపాడు: మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నా శక్తి మేర మున్నూరు కాపు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ హామీ ఇచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ను సోమవారం ఉదయం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మున్నూరు కాపు న్యాయమైన హక్కుల సాధన కోసం వినతి పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చిన విధంగా మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఏటా 5000 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి, వైరా నియోజకవర్గంలో తనకు లక్ష ఓట్లు రావడానికి మున్నూరు కాపులు ప్రధాన భూమిక పోషించారని వారికి సర్వదా కృతజ్ఞతలు తెలుపుకుంటూ... వారికి రుణపడి ఉంటానని అన్నారు. మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోను జిల్లా మంత్రుల తోనూ చర్చించి కార్పొరేషన్ ఏర్పాటుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, అదేవిధంగా మున్నూరు కాపు సమస్యలన్నింటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తన గెలుపుకు సహకరించిన వైరా నియోజకవర్గ మున్నూరు కాపులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాపట్ల మురళి ,మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు రామిశెట్టి రాంబాబు, మండల ఉపాధ్యక్షులు గోపు రామకృష్ణ తాటికొండ వెంకటరాం ప్రసాద్ ,మండల ప్రధాన కార్యదర్శి మల్లెల నాగేశ్వరరావు, మండల కోశాధికారి రామిశెట్టి నాగేశ్వరరావు ,మండల సహాయ కార్యదర్శి ఉసికల వెంకటేశ్వర్లు ,మండల నాయకులు పగడాల అఖిల్ , పాలెపు భద్రయ్య,వడ్డే నరసింహారావు, తోట శ్రీను , పపిన్ని వెంకయ్య, పాపిని జనార్ధన్, చౌడం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డి పి ఆర్ ఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ యు జె ఐ ప్రెస్ క్లబ్ యూనియన్ సభ్యులు....!

**ఎన్ యు జె(ఐ) వేములవాడ ప్రెస్ క్లబ్ యూనియన్ అధ్యక్షులు కొడం కనకయ్య ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి – 04 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా పౌర సంబంధాల అధికారిగా వంగరి శ్రీధర్ ఇటీవల నూతనంగా భాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో సోమవారం రోజున నేషనల్ యూనియన్ జర్నలిస్ట్ ఆఫ్ (ఇండియా) యూనియన్ వేములవాడ ప్రెస్ యూనియన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి రాజన్న లడ్డు ప్రసాదం అందజేసి ఘనంగా శాలువాలతో సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రజా సంబంధిత అధికారి ని కలసిన వారిలో ఎన్ యు జె ఐ ప్రెస్ క్లబ్ యూనియన్ అధ్యక్షుడు కోడం కనకయ్య,ఉపాధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్, గున్నాల నరేష్, ప్రధాన కార్యదర్శి దూస రాజేందర్, సహాయ కార్యదర్శి చిలుక దేవదాసు, నూక సంతోష్ , కోడం సురేష్, ఇందూరి తిరుపతి, గుడిసె హరీష్, గోసికొండ దిలీప్, కుమ్మరి రమేష్, తదితరులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## ఒకేసారి నాలుగు ఉద్యోగాలకు ఎంపికైన కత్తుల వినీల...

ఖమ్మం/ తల్లాడ మార్చి 4 (అక్షరంన్యూస్)



ఖమ్మం నగరం టేకులపల్లి కేసీఆర్ టవర్స్లో నివాసం ఉంటున్న నిరుపేద యువతి కత్తుల వినీల ఒకేసారి నాలుగు ఉద్యోగాలకు ఎంపికయ్యారు . ఇటీవలే ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో గురుకుల టీజీటీ , పీజీటీ , జూనియర్ లెక్చరర్ , డిగ్రీ లెక్చరర్ పోస్టులలో ఘనవిజయం సాధించారు . తండ్రి కత్తుల వీరనరసింహా 2011లో మృతి చెందారు . వీరిది పేద కుటుంబం . తల్లి వెంకటలక్ష్మి వీరిడి చిన్నపాటి హొటల్. రేఅక్కడితే డొక్కాడని కుటుంబం . సోదరి వివేక ఎంఏ (తెలుగు) చదివారు . కత్తుల వినీల డిగ్రీలో బీఈడీ , ఎంఏ (ఆంగ్లం) , ఎల్ఎల్ బి , ఎంఏ (సోషియాలజీ) పూర్తి చేశారు . రఘునాథ పాలెంలోని మైనార్టీ గురుకుల విద్యాలయంలో పొరుగు సేవల ఆంగ్ల అధ్యాపకురాలిగా పనిచేశారు .

## ఎల్ ఓ సి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



ఓదెల/ పెద్దపల్లి మార్చి(అక్షరం న్యూస్)

సోమవారం శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే విజయరమణ రావు నివాసంలో..

ఓదెల మండలం, గుంపుల గ్రామానికి చెందిన తిప్పరపు మల్లయ్య అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో చేరగా మల్లయ్య కి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 1,25,000/- (లక్ష ఇరవై ఐదు వేల రూపాయలు) ఎల్ వో సి చెక్కును మల్లయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు యాదవ్ తో పాటు నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

- ఎవరెన్ని చెప్పిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతాం-ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



కొడకండ్ల,మార్చి04 (అక్షరం న్యూస్):కొడకండ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర రెండు కోట్ల నలభై లక్షలతో నూతన సీసీ రోడ్డు మరియు సైడ్ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సి రెడ్డి.అదేవిధంగా కొడకండ్ల మండలంలోని మొండ్రాయి గ్రామంలో కూడా నూతన సీసీ రోడ్డు మరియు సేడ్ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని,నిర్లక్ష్యపు పాలన చేసి ప్రజలను మోసం చేసారని ఆరోపించారు.పాలకుర్తి నియోజక వర్గంలోని అన్ని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఎవరెన్ని చెప్పిన ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలుచేస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ ముఖ్యనాయకులు, అధికారులు,యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శివ గట్టు మల్లికార్జున స్వామి ఉత్సవాల వాల్పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



ఓదెల/ పెద్దపల్లి. మార్చి 04(అక్షరం న్యూస్ ) ఓదెల మండలంలోని ఉప్పరపల్లి పల్లి గ్రామంలో శివగట్టు మల్లికార్జున స్వామి మహా శివరాత్రి ఉత్సవాల జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ మల్లికార్జున స్వామి కటాక్షంతో అందరూ క్షేమంగా ఉండాలని మనసారా కోరుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లావణ్య నారాయణరెడ్డి ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ కొప్పుల రవి కొప్పుల నాగార్జున మేకల తిరుమలేష్ బొంగుని శ్రీనివాస్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మృతురాలు రామినేని మల్లమ్మ నేత్రాలు దానం



ఓదెల/పెద్దపల్లి మార్చి 04 (అక్షరం న్యూస్) తాను చనిపోతూ తన నేత్రాలతో ఇద్దరు అందులకు చూపును ప్రసాదించిన నేత్రదాత రామినేని మల్లమ్మ ఓదెల గ్రామానికి చెందిన రామినేని మల్లమ్మ అనారోగ్యంతో మృతిచెందగా మృతురాలి నేత్రాలు దానం చేయడం కోసం వారి కుటుంబ సభ్యులు సదాసయ్య ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ భీష్మాచార్ణి సంప్రదించారు.

వెంటనే ఫౌండేషన్ ఆధ్వర్యంలో టెక్నీషియన్ లక్ష్మణ్ ద్వారా నేత్రాలు సేకరించి ఎల్విపి గోదావరిఖని హై బ్యాంకుకు తరలించారు ఇద్దరి అందులకు సూపును ప్రసాదించేందుకు కృషి చేసిన నేత్రత కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు అదేవిధంగా దీనికి కృషి చేసిన అల్లం సతీష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో కె.మల్లేశం కే.వెంకటేశ్వర్లు,డాక్టర్ వేణు, ఇ .వెంకటేష్.ం

## ఎస్ ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన మండల టీడీపీ నాయకులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) మార్చి 4 :రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ దూదిమెట్ల నరేష్ ను సోమవారం టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య (చంద్రబాబు)ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం టీడీపీ నాయకులు ఎస్ ఐ కి శుభాకాంక్షలు తెలియజేసారు.కార్యక్రమంలో టీడీపీ నాయకు లు ఎడ్ల మల్లేష్,కొంగరి నర్సింగ రావు,ఉమ్మాగోని నర్సయ్య గౌడ్,అడ్డురి శ్రీనివాస్,నకిర్త సత్తయ్య,ఈర్య నాయక్, ఉమ్మాగోని శ్రీహరి, పన్నాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే శ్రీ సత్య సాయి గోమండపం గోశాల ప్రారంభోత్సవం...

ఖమ్మం/ వైరా మార్చి 4 (అక్షరంన్యూస్)



వైరా లోని శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం దగ్గర్లో ఉన్న వేద పాఠశాల ప్రాంగణంలో సత్యసాయి గో మండపం గోశాల ను పుట్టపర్తి శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రశాంతి నిలయం మేనేజింగ్ ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ ప్రారంబిస్తారని శ్రీ సత్య సాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు డి సుధాకర్ రావు తెలిపారు. సత్య సాయి సేవ సమితి గత 20 సంవత్సరాల పైగా వైరాలో అనేక ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గత మూడు సంవత్సరాలుగా స్వామి అనుగ్రహంతో శ్రీ సత్యసాయి వేద పాఠశాల నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. వేద పాఠశాల ప్రాంగణంలో శ్రీ సత్య సాయి గోమండపం గోశాలను మంగళవారం సాయంత్రం మూడు గంటలకు స్వామి వారి సంకల్పంతో ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి దివ్య అనుగ్రహం ఆశీస్సులతో ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తూ సాయి తత్వాన్ని సత్య ధర్మశాంతి ప్రేమలను మానవాళికి అందిస్తూ అనేక సామాజ సేవలు చేస్తున్నాయని అన్నారు. మానవాళికి అవసరమైన విద్య వైద్యం మరియు త్రాగునీటి రంగాల్లో శ్రీ సత్య సాయి సేవలు నిస్వార్ధంగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. గోమండపం గోశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సత్యసాయి సేవా సంస్థల నేషనల్ సర్వీస్ కోఆర్డినేటర్ ఎస్ కోటేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర సత్యసాయి సేవా సంస్థల నిర్వాహకులు పి వెంకట్రావు ఎన్నారై వేదమూర్తి బలుసు శాంబమూర్తి వంగవీటి భాస్కరరావు పుతుంబాక సుభాష్ వైరా సత్యసాయి సేవా సంస్థల ముఖ్య సలహాదారు ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మరియు జిల్లా సత్యసాయి సేవా సంస్థల సేవ మూర్తులు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## హత్నూర మండల దివ్యాంగులకై దిక్సూచి యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి...

మెదక్, బ్యూరో, హత్నూర, మార్చ్,04( అక్షరం న్యూస్):

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై శాశ్వత పరిష్కార మార్గానికి సునీతమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ చేపట్టిన దివ్యాంగుల సదరం క్యాంపు దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రారంభించారు సిరిపుర గ్రామానికి చెందిన సంగన్న గారి వీర గౌడ్ గత మూడు సంవత్సరాలుగా మీ సేవ చుట్టూ తిరుగుతున్న స్లాట్ బుక్ కాకపోవడంతో సునీతమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు ఇంటికి వెళ్లి పత్రాలు స్వీకరించారు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకంగా గత కొన్ని సంవత్సరాలుగా దివ్యాంగుల గురించి సంస్థ అధ్యక్షుడు శివశంకర్ రావు చేస్తున్న కృషిని అభినందించారు సంస్థ అధ్యక్షుడు శివ శంకర్ రావు మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రతి నెల 2000 నుంచి 3000 వరకు మందులు కోసం ఖర్చయితాయని సదరం సర్టిఫికెట్ ఇవ్వడం వల్ల జీవితాంతం పెన్షన్ వచ్చి వేరొకరి పైన ఆధారపడకుండ బతికే అవకాశాన్ని సునీతమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ కల్పించడం అభినందనీయమన్నారు మొదటి రోజు సిరిపుర తెల్ల రాళ్ల తండ గోవిందరాజు పల్లి లింగాపూర్ గ్రామాల నుండి 12 మంది దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ వావిలాల నర్సింలు పిఏసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి సునీతమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బి.వి.శివ శివశంకర్ రావు వెంకట్ రెడ్డి మచ్చ నరేందర్ నరోత్తం రెడ్డి సారా పందు గౌడ్ సాయి కుమార్ గౌడ్ బాబు రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సుమన్ షోటోకాన్ కరాటే స్పోర్ట్స్ గ్రాండ్ బెల్ట్ టెస్ట్ అవార్డ్స్..



ఖమ్మం/ తల్లాడ మార్చి 4 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలోని స్థానిక వర్తక సంఘం భవనంలో జల్లెల. శ్రీనివాసరావు (తెలంగాణ రాష్ట్ర జూడో అసోసియేషన్ ఉపాధ్యక్షులు) ఆధ్వర్యంలో షోటో కాన్ కరాటే స్పోర్ట్స్ గ్రేడింగ్ మరియు బెల్ట్ టెస్ట్ అవార్డు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సినీ హీరో ఎస్. ఎస్. ఎస్ కరాటే అసోసియేషన్ చైర్మన్ సుమన్ హాజరై పాల్గొన్న స్టూడెంట్స్ అందరికి సర్టిఫికెట్స్, బెల్ట్స్ అందజేశారు.

### అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన టేకులపల్లి గురుకుల పాఠశాల విద్యార్థినిలు..

టేకులపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు సంబంధించిన 26 మంది విద్యార్థినిలు మాస్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో బెల్ట్ టెస్ట్ లో పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మైథిలి, పి.డి. మాదవిలత మాస్టర్ రామ కృష్ణ, విద్యార్థినిలు పి.శ్రీవల్లి, పుణ్యశ్రీ, స్రశ్మితలను ప్రశంసించారు.

### శబాష్ వీరన్న..

వీరన్న కరాటే అకాడమీ ఆధ్వర్యంలో సాయి గణేష్ నగర్ కు చెందిన బి. ఆనంద్ సాయి రామ్, దినేష్ సాయి రామ్ లను గ్రేడింగ్ మరియు బెల్ట్ టెస్ట్ లో ప్రదర్శన పట్ల అకాడమీ సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వివిద రాష్ట్రాల, జిల్లాల నుండి కరాటే మాస్టర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మిర్చి మార్కెట్లో జెండా పాట ధరకు కొనుగోలు ధరలకు భారీ వ్యత్యాసంపై చర్య తీసుకోవాలి ...

- తెలంగాణ రైతు సంఘం నాయకులు





ఖమ్మం/ వైరా మార్చి 4 (అక్షరంన్యూస్)

ఖమ్మం:ఖమ్మం మిర్చి మార్కెట్లో జెండా పాట ధరకు కొనుగోలు ధరలకు మధ్య భారీ వ్యత్యాసం ఉంటుంది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. సోమవారం తెలంగాణ రైతు సంఘం బృందం ఖమ్మం మిర్చి మార్కెట్ సందర్శించి రైతులు నుంచి కొనుగోలు వివరాలు , ఇతర సమస్యలు తెలుసుకున్నది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం మిర్చి మార్కెట్లో జెండా పాట ధరకు కొనుగోలు ధరలకు సంబంధం ఉండటం లేదని జెండా పాట 20800 ఉంటే కొనుగోలు 14,15 వేల రూపాయలు వ్యత్యాసం ఉంది అని క్వింటాలకు ఐదు, ఆరు వేల తేడా వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు. కొందరు రైతులు ఖమ్మం మార్కెట్ కు తీసుకువచ్చిన మిర్చి బస్తాలు 14 వేల రూపాయలు కి వ్యాపారులు కొనుగోలు ధర అన్నటం తో తిరిగి ఇంటికి మిర్చి బస్తాలు తీసుకుని వెళ్ళిపోయారు అని అన్నారు. ఈ వ్యవసాయ సీజన్లో మిర్చి పంట తెగుళ్ళు, వర్షం ప్రభావం తో దిగుబడి తగ్గింది అని నాణ్యత. పేరుతో రైతులకు ధర కోత విధిస్తున్నారు అని భారీ వ్యత్యాసం లేకుండా ప్రభుత్వం, జిల్లా మంత్రులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి తో మిర్చి రైతులు సమస్యలు ధర వ్యత్యాసం పై చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, ఉపాధ్యక్షులు తాతా భాస్కర్ రావు,ఎస్ కె మీరా వాసిరెడ్డి ప్రసాద్, బండి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రా శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెరకు మల్లి కుటుంబ రావు, బాణాల శ్రీనివాసరావు, యనమద్ది రామకృష్ణ, నాగ సులోచన, ఎస్ కె బాబు రైతులు పాల్గొన్నారు.

# జీవో 317 బాధితులకు న్యాయం చేయాలి

- టి.ఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పాకాల శంకర్ గౌడ్




రాజన్న సిరిసిల్ల/ స్టాపర్ /మార్చి -4 (అక్షరం న్యూస్):

జీవో 317 ద్వారా ఉద్యోగుల విభజనలో ఏర్పడిన సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారాలను సిఫారసు చేయడం కోసం మంత్రివర్గ ఉప సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ ఉప సంఘ సభ్యులుగా నియామకం ఐనా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను మినిస్టర్ క్వార్టర్స్, హైదరాబాదులో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జీవో 317 వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులు చాలా ఇబ్బంది పడుతున్నారని వారు కుటుంబాలకు దూరంగా ఉద్యోగాలు చేస్తూ మానసిక క్షోభ అనుభవిస్తున్నారని వారికి న్యాయం చేయాలని ప్రభాకర్ గౌడ్ ని కోరారు. క్యాడర్లో జూనియర్ అయినందుకే సొంత జిల్లాలను వదిలి పరాయి జిల్లాలకు ఉద్యోగులు కేటాయించ బడ్డారనీ, భార్యాభర్తలను వేరువేరు జిల్లాలకు కేటాయించారనీ పూర్వపు సర్వీసులు వదులుకొని అంతర్ జిల్లా బదిలీ ద్వారా వచ్చిన భార్యాభర్తలు కూడా తిరిగి వేరు జిల్లా లకు కేటాయించబడ్డారని నిబంధనల ప్రకారం భార్యాభర్తలను ఒకే జిల్లాలకు బదిలీ చేయాల్సి ఉండగా 19 జిల్లాల్లో అనుమతించి 13 జిల్లాలను బ్లాక్ చేశారనీ, స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు, విడిపోయిన భార్యాభర్తలకి న్యాయం చేయాలని ఈ సందర్భంగా మంత్రి ని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం 317 బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, నాంపల్లి, కృష్ణ మొదలైన వారు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా నామ ...

- హైదరాబాద్‌లో జరిగిన పార్టీ ఖమ్మం జిల్లా నేతల సమావేశంలో ఈ మేరకు చర్చించి, ప్రకటించిన కేసీఆర్..
- పార్టీ శ్రేణుల హర్షం - వాడవాడలా సంబురాలు..





ఖమ్మం/ తల్లాడ మార్చి 4 (అక్షరంన్యూస్)

అంతా ఊహించినట్లే బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ నామ నాగేశ్వరరావు పేరును కేసీఆర్ ఖరారు చేశారు. సోమవారం హైదరాబాద్ లో పార్టీ ఖమ్మం జిల్లా నేతలతో జరిగిన సమావేశంలో కేసీఆర్ ఈ మేరకు నిర్ణయించి, ప్రకటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఎంపీగా రెండు సార్లు అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించిన నామ నాగేశ్వరరావు 2009, 2019 లోక్ సభ ఎన్నికల్లో బ్రహ్మాండమైన మెజార్టీతో సునాయాసంగా గెలుపొందారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పై 1 లక్షా 68 వేల 62 ఓట్ల భారీ మెజార్టీ తో ఖమ్మం ఖిల్లాపై విజయకేతనం ఎగురవేశారు . ఆ తర్వాత నుంచి పార్టీ లోక్ సభా పక్ష నేత గా లోక్ సభలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల వాణిని బలంగా వినిపిస్తూ తనదైన శైలిలో ప్రజల మద్దతుతో ముందుకు దూసుకుపోతున్నారు. 2005 నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్న నామ బీఆర్ ఎస్ లో 2019 మార్చి లో జాయిన్ అయి పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఖమ్మం పార్లమెంట్ బరిలో నిలిచి, ప్రత్యర్థి పార్టీపై ఘన విజయం సాధించారు. పూర్వ వరంగల్ జిల్లా డోర్నకల్ మండలం బలపాల గ్రామంలో మధ్యతరగతి రైతు కుటుంబంలో నామ ముత్తయ్య, నామ వరలక్ష్మి దంపతులకు పెద్ద కుమారుడిగా జన్మించారు. పారిశ్రామిక వేత్తగా బహుముఖంగా రాణించిన నామ నాగేశ్వరరావు రాజకీయాల్లో కూడా తన మార్క్ రాజకీయంలో దూసుకెళుతూ తనదైన ముద్ర వేశారు. పార్లమెంట్ సభ్యునిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన నామ తెలంగాణ పెండింగ్ ప్రాజెక్టులు, నిధులు గురించి లోక్ సభలో పెద్ద ఎత్తున గళం వినిపించారు. కేసీఆర్ , కేటీఆర్ ఆదేశాల మేరకు ఢిల్లీ కేంద్రంగా అవిశ్రాంతంగా పోరాడుతూ సౌమ్యుడిగా పేరు తెచ్చుకున్నారు. అందుకే కేసీఆర్ ఆయన అభ్యర్థిత్వాన్ని మళ్లీ ఇప్పుడు ఖరారు చేశారు. నామ అయితేనే అందర్నీ కలుపుకుపోయి సునాయాసంగా ప్రత్యర్థిపై ఘన విజయం సాధిస్తారని కేసీఆర్ బలంగా విశ్వసించినట్లు భావిస్తున్నారు.

### హర్షం - సంబురాలు..

నామ నాగేశ్వరరావు పేరును ఖమ్మం పార్లమెంట్ స్థానానికి ప్రకటించడం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా హర్షద్వానాలు వ్యక్తమవుతు న్నాయి. అన్ని ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు , పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబు రాలు చేసుకున్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నామను అత్యధిక బంపర్ మెజార్టీతో గెలిపించు కుంటామని పార్టీ శ్రేణులు ముక్త కంఠంతో స్పష్టం చేస్తున్నాయి.

## వేసవిలో తాగునీటి సమస్య రాకుండా

# ముందు జాగ్రత్త చర్యలు

- ఎన్టిపిసి లో జరిగిన పెద్దపల్లి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం
- పలువురు జడ్పిటిసిలు గైర్హాజరు.. హాజరుకాని ఎమ్మెల్యేలు




జ్యోతి నగర్ మార్చ్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రారంభించే కార్యక్రమాలు ప్రతి ఒక్క అర్హుడికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం ఎన్టిపిసి మిలీనియం హాల్ లో నిర్వహించిన జడ్పీ సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లా ఎమ్మెల్యేలు ముగ్గురు సమావేశంలో పాల్గొనలేదు పలువురు జెడ్పిటిసిలు హాజరు కాలేదు. జడ్పీ సర్వసభ్య సమావేశంలో మిషన్ భగీరథ, వ్యవసాయ, జిల్లా సంక్షేమ, సాగు నీటి, మైనింగ్, పశుసంవర్ధక, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను ప్రతి అర్హుడికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఏఒక్క అర్హుడు సైతం ప్రభుత్వ పథకాల లబ్ధి పొందకుండా ఉండవద్దని ఆయన అధికారు లకు సూచించారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్సారెస్పీ డి 83, డీ 86 కాలువల కింద చివరి ఆరికట్టు వరకు సాగునీరు అందాలని, రైతుల పొలాలు ఎండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గొర్రెల పంపిణీ పథకం క్రింద ప్రభుత్వం నుంచి తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఇప్పటికే డీడీలు చెల్లించి గొర్రెల యూనిట్ల రాని వారికి డిడీ సొమ్ము తిరిగి చెల్లించే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీలలో జాతీయ ఉపాధి హామీ పనులు నిబంధన మేరకు కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు.



జిల్లాలో ఉన్న ఇసుక డంపుల నుంచి లారీల ద్వారా అక్రమంగా ఇసుక రవాణాను నియంత్రించాలని అన్నారు. గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులకు, పెద్దపల్లి జిల్లా నివాసుల సొంత అవసరాలకు ట్రాక్టర్ల ద్వారా మాత్రమే ఇసుక తీసుకువెళ్లే అవకాశం ఉందని, లారీల ద్వారా అక్రమ ఇసుక రవాణాను నియంత్రించాలని, డంపుల వద్ద సీసీ కెమెరాలు పరిశీలించి అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్మన్ ఆదేశించారు.



సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఓదెల జడ్పిటిసి గంట రాములు పలు అంశాల పై ప్రశ్నలు లేవనెత్తారు.

జిల్లాలో నూతనంగా మినీ అంగన్వాడి కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సారెస్పీ కింద ఆయకట్టు రైతులకు సాగునీరు అందించడంలో అధికారులు అలసత్వం వహించడం వల్ల పంటలు ఎండిపోతున్నాయని, అవసరమైన మేర సాగునీటిని వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. లారీల ద్వారా జిల్లాలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను వెంటనే అరికట్టాలని , ఇప్పటికే అక్రమంగా ఇసుక రవాణా తరలించుకుని వెళ్లిన లారీల వివరాలు సీసీ కెమెరాల ద్వారా సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

గ్రామీణ ప్రాంతాలలో 15 వ ఆర్థిక సంఘం నిధులు వినియోగించుకొని అవసరమైన ఇండ్లకు నూతన ట్యాప్ కనెక్షన్లు అందించాలని, రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసు కోవాలని కోరారు. మిషన్ భగీరథ, ఇంట్రా పనుల నాణ్యత, చెల్లించిన బిల్లు లు తదితర అంశాలపై విచా రణ జరపాలని ఆయన కో రారు. గ్రామీణ ప్రాం తాల్లో ఉపాధి హామీ పనుల కింద చేపట్టే పనులు చట్ట ప్రకారం జరగాలని, గ్రామసభ నిర్వహించి పనులు కాంట్రాక్టర్లకు అప్పగించాలని ఆయన పేర్కొన్నారు. ఈ జడ్పీ సర్వసభ్య సమావేశంలో జడ్పీ సీఈవో కె.నరేం దర్, జిల్లా అధికారులు, జెడ్పిటిసిలు నారాయణ, ఎంపీపీ లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు భారీ షాక్...

- కారు దిగిన మేయర్,కార్పొరేటర్లు.
- రామగుండం మాజీ ఎమ్మెల్యే చందర్ వైఖరి నచ్చకనే కాంగ్రెస్ లోకి..మేయర్ పలువురు కార్పొరేటర్ల వెల్లడి.
- మేయర్ 18 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్లో చేరిక.
- రామగుండం లో రాజకీయ మలుపు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ కు భారీ దెబ్బ.
- మాజీ ఎమ్మెల్యే చందర్ అధికారంలో ఉన్నప్పుడు ఒకరకంగా లేనప్పుడు ఒక రకంగా వ్యవహరించడమే కారణమా!
- అదే అంటూ కాంగ్రెస్లో చేరిన కార్పొరేటర్లు మేయర్.



గోదావరిఖనిప్రతినిధి/పెద్దపల్లి/మార్చి4/అక్షరం న్యూస్:

రామగుండం నియోజకవర్గంలో ఊహించని రాజకీయాలు మలుపు తిరుగుతున్నాయి.బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే చందర్ ముఖ్య అనుచరులు ఆయన చొరవతో రామగుండం నగర పాలక ప్రథమ పౌరుడిగా మేయర్ గా కొనసాగిన బంగి అనిల్ కుమార్ మరో 18 మంది కార్పొరేటర్లు కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు.బిఆర్ఎస్ కు భారీ షాక్ ఇచ్చారు.దీంతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో

బిఆర్ఎస్ పార్టీకి భారీ దెబ్బగా మారింది.

కోరుకంటి చందర్ రామగుండం ఎమ్మెల్యేగా కొనసాగిన సమయంలో కార్పొరేషన్ ఎన్నికల హడావిడిలో కార్పొరేటర్లుగా గెలుపొందేందుకు టికెట్ల కోసం వెంటబడి ఆయన మెప్పు పొందేందుకు ప్రయత్నించి టికెట్లు పొంది గెలిచిన రామగుండం నగర మేయర్ అనిల్ కుమార్ 18 మంది బి.ఆర్.ఎస్ కార్పొరేటర్ లు అధికారంలో ఉన్నప్పుడు మాజీ ఎమ్మెల్యే చందర్ అధికారం కోల్పోయాక వ్యవహరించిన తీరు నచ్చకనే బిఆర్ఎస్ పార్టీని వీడి కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరి హస్తానికి చెయ్యి అందించినట్లు ఆ పార్టీలో చేరినట్లు మేయర్ కార్పొరేటర్లు వెల్లడిస్తున్నారు.

సోమవారం హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ టిపిసిసి భవన్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీప దాస్ గుప్తా,రాష్ట్రమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ,ప్రభుత్వ సలహాదారు హరికర వేణుగోపాలరావు, రామగుండం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ నేతృత్వంలో రామగుండం నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్,కార్పొరేటర్లు దాతు శ్రీనివాస్,చాగంటి శంకర్,వేగోలపు రమాదేవి శ్రీనివాస్,ఇంజపురి పులేందర్, దుబాసి మల్లేష్,కలువల శిరీష సంజీవ్, పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్,దొంత శ్రీనివాస్ కొమ్ము వేణుగోపాల్ జెట్టి జ్యోతి రమేష్ గన్ముక్కుల మహాలక్ష్మి నీలం పద్మ బాల రాజ్ కుమార్ మేకల సదానందం 18 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ గూటిలో చేరారు ఒకేసారి మేయర్ తో పాటు 18 మంది కార్పొరేటర్లు కారు దిగి కాంగ్రెస్ లో చేరడం ఈ ప్రాంతంలో బి ఆర్ ఎస్ పార్టీకి కోలుకో లేని దెబ్బ తగిలింది బి ఆర్ ఎస్ పార్టీలోని పలువురు నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు మరికొద్ది రోజుల్లో మరి కొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలు ఉన్నాయనేది చర్చనీయాంశంగా మారిం ది రామగుండం మాజీ ఎమ్మెల్యే చందర్ కు వెన్నంటి ఉన్న మేయర్ ముఖ్యమైన 18 మంది కార్పొరేటర్లు ఒకేసారి ఒకేసారి కాంగ్రెస్ లో చేరి బి ఆర్ ఎస్ పార్టీకి షాక్ ఇవ్వడం కాంగ్రెస్కు పునర్ వైభవం రావడంతో ఈ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. మేయర్లు మరో 18 మంది కార్పొరేటర్లను బిఆర్ఎస్ పార్టీ నుండి వీడకుండా పార్టీలో కొనసాగే ప్రయత్నం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గాని కోరుకంటి చందర్ గాని చేయకపోవడం వారిని నమ్మించి బిఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చి కాంగ్రెస్ లో చేరడం పార్టీ జీర్ణించుకోలేక పోతుంది ఏది ఏమైనా రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మళ్ళీ కాంగ్రెస్ పార్టీకే గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాదన వినిపిస్తోంది.

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బీజేఎంసీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్





- ఒక్క సారిగా అవాక్కైన స్థానిక ప్రజలు
- ఓ వైపు మేయర్ వర్గం, మరోవైపు డిప్యూటీ మేయర్ వర్గాలుగా విడిపోయిన వైనం
- బీజేఎంసీలో రాజకీయం ఎటువైపు మారనుందోనంటూ ఉక్కిరిబిక్కిరవుతున్న స్థానికులు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 4/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ కాంగ్రెస్ ఇంఛార్జి కస్తూరి నరేందర్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

నియోజకవర్గంలో ఈ అంశం కాస్త హాట్ టాపిక్‌గా మారింది. ఏఐసీసీ జనరల్ సెక్రటరి మరియు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి, దీప దాస్ మున్షి సమక్షంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ మరో నలుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కార్పొరేటర్లు – పద్మవతి పాపయ్య యాదవ్, గోకరి శ్రీలత సురెష్ గౌడ్, బుర్ర సాయి సాగర్ గౌడ్, శ్రీనివాస్, పాండు, మల్లేశ్, రితేష్, సాయి, జాయిన్ అయిన వాలేరో ఉన్నారు.

### ఒక్క సారిగా అవాక్కు తిన్న బీజేఎంసీ ప్రజలు...

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడంతో ప్రజలు ఒక్క సారిగా అవాక్కు తిన్నారు. గతంలో మేయర్, డిప్యూటీ మేయర్లు వర్గాలుగా విడిపోవడంతో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఇరువర్గాలకు నచ్చజెప్పారు. దీంతో అప్పుడు పరిస్థితి సద్దుమణిగింది. కానీ ఇటివలే కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరడంతో కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీలకు ఆయా పార్టీల నాయకులు క్యూ కట్టారు. అందులో భాగంగా డిప్యూటీ మేయర్ వర్గం కాంగ్రెస్ లో చేరుతారని ఊహాగానాలు వచ్చిన నేపథ్యంలో మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొని ఒక్కసారిగా అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. చూడాలి మరి బీజేఎంసీ రాజకీయం ఏ మలుపు తిరుగుతుందో.

# కేకే మహేందర్ రెడ్డి అనుచిత వాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

-పద్మశాలి సంఘం నాయకులు



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ మార్చ్ 4 (అక్షరం న్యూస్)బీ కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పద్మశాలీలపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై బేషరతుగా క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ పద్మశాలి సంఘం నాయకులు గుండ్ల పెల్లి పూర్ణచందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పూర్ణచందర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేత కార్మికుల జీవనోపాధి కొరకు బతుకమ్మ చీరలు తయారు చేసేవారు. ఇప్పుడు ప్రభుత్వం మారినందున కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరలకు ఆర్డర్ ఇవ్వకుండా చేనేత కార్మికులు జీవనోపాధి కోల్పోయారు. ఈ సందర్భంగా ఓ నేత కార్మికుడు జీవనోపాధి కొరకు పాపడాలు అమ్ముకుంటే ఓ విలేఖరి వార్త రాయడంతో కేకే మహేందర్ రెడ్డి పద్మశాలీలు పాపుడాలు అమ్ముకుంటున్నారా! నిరోదులు అమ్ముకుంటున్నారా! గత ఆరు సంవత్సరముల నుండి బతుకమ్మ చీరల మీద దొబ్బి తిన్నది చాలదా అంటూ పద్మశాలీలను ఘోరంగా అవమనించారని మండిపడ్డారు. కేకే మహేందర్ రెడ్డి అనుచిత వాక్యాల పట్ల నేతన్న విగ్రహం దగ్గర పద్మశాలీలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేకుంటే సిరిసిల్లలో తిరిగనీయబోమని హెచ్చరించారు.

# మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి రాంరెడ్డి వెంకట రెడ్డి 8వ వర్ధంతి



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 4 అక్షరంన్యూస్ :/ మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి ఎనిమిదో వర్ధంతి కూసుమంచి లోని పాలేరు నియోజక వర్గ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి వెంకటరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామిరెడ్డి వెంకటరెడ్డి ప్రజా నాయకుడిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. పార్టీలకతీతంగా అభిమానించే నాయకుడిగా పేరు పొందారని తెలిపారు. సిపిఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా కాంగ్రెస్ నాయకులు రాయల్ నాగేశ్వరరావు చావా శివరామకృష్ణ తిరుమలాయపాలెం జడ్పిటిసి బెల్లం శీను ఎంపీపీ మంగలాల్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి బీ.ఆర్.ఎస్ ఎం.పీ అభ్యర్థిగా మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ ప్రకటన పట్ల హర్షం

### టాపాసులు పెల్చి స్వీట్లు పంపిణీ చేసిన బీ.ఆర్.ఎస్ శ్రేణులు

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 4/అక్షరం న్యూస్:



పెద్దపల్లి పార్లమెంట్ బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి గా మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ ని ప్రకటించండం పట్ల రామగుండం మాజీ ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అదేశాల మేరకు సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు టపాసులు పెల్చారు.స్వీట్ల పంపిణీ చేసారు.ఈశ్వర్ ని ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన మాజీ సిఎం బీ.ఆర్.ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పి.టి.స్వామి కార్పోరేటర్ పెంట రాజేష్,నూతి తిరుపతి,పిల్లి రమేష్, అచ్చే వేణు,చల్లగురుగుల మెగిలి,తోకల రమేష్, ఇంజపురి నవీన్,దాసరి ఎల్లయ్య,నునే శరత్ కుమార్, శ్రీనివాస్,చింటూ,కాగితం శ్రీనివాస్,బొల్లం రాయలింగు, పాలమడుగుల కనకరాజ్,గుర్రం పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలే ఈ సృష్టికి మూలం

- మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి.
- అర్జీ వన్ జిఎం చింతల శ్రీనివాస్.
- ఖని 33వ డివిజన్ లోన్ మద్దెల దినేష్ అధ్వర్యంలో ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 4/అక్షరం న్యూస్:

మహిళలే ఈ సృష్టికి మూల కారణమని వారి ఓర్పు సహనం కుటుంబ ఎదుగుదలతో వారి పాత్ర మహా గొప్పదని,మహిళలను గౌరవించే బాధ్యత ప్రతి పౌరుడి పై వుందని అర్జీ వన్ జిఎం చింతల శ్రీనివాస్ అన్నారు. సోమవారం రోజున గోదావరిఖని లోని 5వ ఇంక్లైన్, పరుశురాం నగర్ లోని 33వ డివిజన్ లో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ అధ్వర్యంలో ముందస్తుగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని దినేష్ తెలిపారు.33వ డివిజన్ లోని వివిధ శాఖలలో పనిచేస్తున్న అంగన్ వాడి టీచర్లు,ఆయాలు, సింగరేణి, మున్సిపల్ పారిశుద్ధ్య మహిళ కార్మికులు,రిసోర్సెడ్ పర్సన్స్ (ఆర్పిలు) ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆశా వర్కర్స్, ఏఎన్ఎంలు,డాక్టర్ తో పాటు స్థానిక డివిజన్ లో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ తమకు తోచిన సహాయ సహకారాలు అందిస్తున్న మహిళలకు జిఎం చింతల శ్రీనివాస్ఎన్వారాన్మెంట్ అధికారి అంజనేయ ప్రసాద్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.అనంతరం జిఎం చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ 1908లో న్యూయార్క్ నగర వీధుల్లో తమ హక్కుల సాధన కోసం వేలాది మంది మహిళా కార్మికులు నిర్వహించిన వీరోచిత పోరాటానికిగుర్తుగా అంతర్జతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించారన్నారు.సుమారు 15 వేల మందిమహిళలు మహిళాహక్కుల ఉద్యమ నేత క్లారా జెట్కిన్ నేతృత్వంలో ఈ ఉద్యమంలో పాల్గొన్నారని పేర్కొన్నారు.దీంతో పాటు మహిళలు ఓటు వేయాలనే డిమాండ్‌ను కూడా ఇందులో చేర్చారన్నారు.

మహిళలు తమ హక్కులను గుర్తించి మహిళా సమానత్వం,సాధికారత, సామాజిక మార్పుపై అవగాహన తోపాటు వీటి సాధనకోసం ఉద్యమించాల్సిన కర్తవ్యాన్ని గుర్తు చేసుకునే రోజని, ప్రభుత్వ రంగ సంస్థలు,పలు సామాజిక సంస్థలు వివిధ సామాజిక,ఆర్థిక,సాంస్కృతిక,రాజకీయ రంగాల లో మహిళలు సాధించిన విజయాలను గుర్తించి, వారిని గౌరవించుకోవడం మన బాధ్యత అని అన్నారు.కరోన సమయంలో పారిశుద్ధ కార్మికులైతే వారి ప్రాణాలను ఘనంగా పెట్టి పనులు చేశారని గుర్తు చేశారు.పారిశుద్ధ్య కార్మికులు కనిపించే దేవుళ్ళని వారిని కొనియాడారు.అదే విధంగా అంగన్వాడీలో పార్టీలు హెల్త్ డిపార్ట్మెంట్ సంబంధించిన వారు ఇప్పుడు సన్మాన గ్రహీతలందరూ కూడా కరోనా సమయంలో చేసిన పనులను వెలకట్టలేనివని వారు నిరంతరం కూడా ప్రజల్లో మమేకమై ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అగ్రభాగాన ఉంటున్నారని పేర్కొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండి తమ హక్కుల కోసం ముందుకు సాగాలన్నారు జిఎం పిలునిచ్చారు.అనంతరం ఇంత మంచి కార్యక్రమానికి ఆహ్వానించినందుకు మద్దెల దినేష్ కు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యులకుఅన్ని శాఖల విభాగాల ఉద్యోగులకు 33వ డివిజన్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ పెద్ద మనుషులు, యువకులు,మహిళలు,డాక్టర్ స్వప్న,మేదరి శ్రీనివాస్, పేర్క శ్రీనివాస్,ఇందురి రాజేశ్వర్ రావ్,బుజ్జి రవి,గోసిక నరేష్,శనిగరపు ప్రసాద్,పోలు కిరణ్,రెనికుంట్ల నరేంద్ర, తలపల్లి సురేంద్ర,రమేష్,ఆకాష్,చిన్న శ్రీనివాస్, రామస్వామి,రోజా,శ్రీలత,లలిత,లత రవి,పెద్ద ఎత్తున డివిజన్ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## ఒత్తిడికి లోను కాకుండా ఇష్టపడి చదివితే విజయం మీదేట్రాఫిక్ ఎస్ఐ ఎస్. మధు ప్రసాద్

**మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ**




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 4 /అక్షరం న్యూస్ : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ ఎస్. మధు ప్రసాద్ చేతుల మీదుగా విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ అరటి పండ్లు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ముఖ్య అతిథి ఎస్సై మధు ప్రసాద్ మాట్లాడుతూ మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు. అలాగే ప్రతి విద్యార్థినీ జీవితంలో 10వ తరగతి ఉత్తీర్ణత అతిముఖ్యమని, విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వంటిదని విద్యార్థులు చదివే క్రమంలో ఒత్తిడికి గురికాకుండా ఇష్టపడి ప్రణాళికతో చదివితే విజయం మీ సొంతం అవుతుందని అన్నారు. అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల. మురళి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్ సమయం లో 12 రోజులకు సాయంత్రం సమయంలో అవసరమైన స్నాక్స్ ను ట్రస్ట్ ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన ట్రస్ట్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి విద్యార్థి కూడా ఇష్టంతో కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. విద్యార్థులు ఒక లక్ష్యం ఏర్పరచుకొని నిరంతరం ఆ లక్ష్యం కోసం ఇష్టంతో శ్రమిస్తే విజయం మీ సొంతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.రమా జే.పద్మ , స్వామి , ఉపాధ్యాయులు ట్రస్ట్ సభ్యులు కోమటిరెడ్డి చైతన్య , బూరం. నవీన్ , వెంకన్న , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిళ్ళ దొంగలు అరెస్ట్




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 4 /అక్షరం న్యూస్ : పట్టణంలో చోరీలకు పాల్పడి మోటార్ సైకిళ్ళ దొంగలను అరెస్ట్ చేయడం జరిగింది. వారి వద్ద నుండి ఒక మోటార్ సైకిల్ రికవరీ చేయడం జరిగింది. భద్రాచలం ఏ ఎస్ పి పరితోష్ పంకజ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు భద్రాచలం, కూనవరం రోడ్, ఎం వి ఐ ఆఫీస్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ములుగు జిల్లా, మంగపేట మండలం, బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బొబ్బ సూర్యప్రకాష్ మరియు భద్రాచలం, సీతారామనగర్ కాలనీకి చెందిన చిప్పల సత్యనారాయణ రాజు అను వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవుట ప్రయత్నిస్తుండగా అనుమానంవచ్చి వారిని పట్టుకొని తనదైన శైలిలో విచారించగా, భద్రాచలంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘ కార్యాలయము ముందు దొంగలించబడిన మోటార్ సైకిల్ మరియు చెర్ల రోడ్, కొత్త మార్కెట్ వద్ద దొంగలించబడిన మోటార్ సైకిళ్ళ దొంగతనం చేసినట్లుగా ఒప్పుకున్నారు. దొంగతనానికి పాల్పడిన బొబ్బ సూర్యప్రకాష్ మరియు చిప్పల సత్యనారాయణ రాజు అను వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరిగింది.

## 4 సీసీ కెమెరాలు వితరణ




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /మార్చి 4/ అక్షరం న్యూస్ : ఇటీవల భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ పట్టణంలో ఉన్న అన్ని ఆటో యూనియన్ల తో ఓ సమావేశం నిర్వహించి, ప్రతి ఆటో అడ్డలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావాల్సిందిగా ఆయన కోరారు. దానికి స్పందించి భద్రాచలం పట్టణంలోని శ్రీనివాస నర్సింగ్ హోం అధినేత డా.మోహన్ రావు 3 సీసీ కెమెరాలు, ఆర్టీసీ ఇన్ గేట్ ఆటో యూనియన్ సభ్యులు 1 సీసీ కెమెరాల ను భద్రాచలం ఐపీఎస్ పరితోష్ పంకజ్ ఐపీఎస్ కి అందించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి పరితోష్ పంకజ్ ఐపీఎస్ మాట్లాడుతూ నేరస్థులను పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగ పడుతాయని, నేర రహిత సమాజం కోసం ప్రతి ఒకరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒక్క సీసీ కెమెరా 10 మందితో సమానమని, నిఘా వ్యవస్థను కాపాడటానికి భద్రాచలం పోలీసులు ఎంతో కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం సీసీ కెమెరాలను వితరణగా అందించిన శ్రీనివాస నర్సింగ్ హోమ్ నిర్వాహకులు హర్షవర్ధన్ , ఆర్టీసీ ఇన్ గేట్ ఆటో యూనియన్ సభ్యులను, అదే విధంగా సీసీ కెమెరాలు వినియోగం పై ఆటో యూనియన్ సభ్యులకు అవగాహన కల్పించిన భద్రాచలం ట్రాఫిక్ సిబ్బందిని భద్రాచలం ఏ ఎస్ పి పరితోష్ పంకజ్ ఐపీఎస్ అభినందించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా సీసీ కెమెరాలు ఏర్పాటుకు తోడ్పాటు అందించాలని భద్రాచలం ఏ ఎస్ పి పరితోష్ పంకజ్ ఐపీఎస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎవరు ఇచ్చిన సిసి కెమెరాను వారి ప్రాంతాల్లోనే పెట్టడం జరుగుతుంది.




## తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అందుకున్న నృసింహ సేవా వాహిని......

- **సాలగ్రామ సన్నిధి లో 108 మంది చిన్నారులతో నృత్యనీరాజనం....**
- **సంస్కృతి,సాంప్రదాయాలు మనకు రెండు కళ్ళు లాంటివి... డా. కృష్ణ చైతన్య స్వామి....**

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /మార్చి 4 /అక్షరం న్యూస్ : భద్రాద్రి దివ్యక్షేత్రం లోని కల్పవృక్ష నారసింహుని దివ్య సన్నిధిలో 108 మంది చిన్నారులతో 12 గంటల పాటు నిర్విరామంగా జరిగిన నృత్య నీరాజనం కార్యక్రమానికి గాను శ్రీనృసింహ సేవా వాహిని సంస్థ తెలుగుబుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అలానే తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డులను అందుకున్నది. గతంలో 108 గ్రామాలలో 1008 మంది రైతులతో ఏరువాక పౌర్ణమి వేడుకలు జరిపి తెలుగుబుక్ ఆఫ్ రికార్డు ను సొంతం చేసుకున్న నృసింహ సేవా వాహిని మరో సారి మన సంస్కృతి సాంప్రదాయాలను లోకానికి పరిచయం చేయాలని నృత్యనీరాజనం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నిర్విరామంగా 12 గంటలపాటు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన చిన్నారుల చేత నృత్యనీరాజనం కార్యక్రమం అద్భుతంగా జరిపి మరో రికార్డును నెలకొల్పింది .ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ నిజంగా మన్యంలో సేవలు చేయడం మా నృసింహ సేవావాహిని ఏనాడో చేసుకున్న పుణ్యమని, ఆపద అంటే అండగా నిలుస్తూ ఎన్నో ఆధ్యాత్మిక, సేవాకార్యక్రమాలు చేస్తున్న మా నృసింహ భక్త కుటుంబానికి ఈ అవార్డ్ అంకితమని వారి అండదండలే ఇన్ని కార్యక్రమాలు చేయడానికి కారణమని సమాజసేవలో మాతో పాటు నడుస్తూ సేవల%శీ%దిస్తున్న భక్తకుటుంబం దొరకడం మా అదృష్టమని అన్నారు. ఇంత చక్కని కార్యక్రమాన్ని నిర్వహించిన నృసింహ సేవా వాహిని బృందానికి పలువురు అభినందనలు తెలిపారు. తదనంతరం తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ జ్యూరీ మెంబెర్ మరియు చీఫ్ అబ్జర్వర్ టి. వి. అశోక్ కుమార్ చేతుల మీదుగా డా. కృష్ణ చైతన్య స్వామి తెలుగు బుక్ ఆఫ్ రికార్డు మరియు తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డు ను అందుకోవడం జరిగినది. ఈ కార్యక్రమం లో ప్రోగ్రామ్ కన్వీనర్స్ అనుమాండ్ల నాగరాజు, వనపర్తి పద్మావతి, పోకల శ్రీనివాస్, తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ బృందం, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.




## బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ మాస్టర్ టీం ఛాంపియన్ షిప్ కైవసం




**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /మార్చి 4 /అక్షరం న్యూస్ :**

పట్టణంలోని సిటీ స్టైల్ జిమ్ వారు నిర్వహించిన ఆరు జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జమ్ముకు మాస్టర్స్ టీం ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి తెలిపారు. 59 కేజీల విభాగంలో, ఎస్ భరత్ కుమార్ కు ప్రథమ స్థానం, 74 కేజీల విభాగంలో కే కాశి కుమార్కు ప్రథమ స్థానం, 105 కేజీల విభాగంలో ఎం పవన్ కు ద్వితీయ స్థానం, 105 కేజీల విభాగంలో బి ఆదిత్య కు తృతీయ స్థానం, 120 కేజీల విభాగంలో టీ నితిన్ కు ప్రథమ స్థానం, 74 కేజీల మహిళా విభాగంలో ఎం భూమికకు ప్రథమ స్థానం, మరియు మాస్టర్స్ విభాగాలలో, మాస్టర్స్ వన్ లో 74 కేజీల విభాగంలో, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ ప్రథమ స్థానం, మాస్టర్స్ వన్ విభాగంలో 105 కేజీల విభాగంలో జి శోభన్ నాయక్ ద్వితీయ స్థానం, మాస్టర్ టు విభాగంలో, 74 కేజీల విభాగంలో మహంతి వెంకటకృష్ణాజీకి ప్రథమ స్థానం, మాస్టర్ 2 విభాగంలో, 74 కేజీల విభాగంలో పి రామకృష్ణకు ద్వితీయ స్థానం, అంతేకాకుండా స్ట్రాంగ్ మెన్ టైటిల్, సిటీ స్టైల్ జిమ్ కు చెందిన, ఎస్ భరత్ కుమార్ కవచం చేసుకున్నట్లు తెలిపారు.

## మున్సిపల్ కార్యాలయం లో ప్రజా పాలనా సేవా కేంద్ర కార్యాలయం

**ప్రజా పాలన దరఖాస్తు ల సవరణ కు మరో వారం రోజులు అవకాశం**



**చొప్పదండి/ కరీంనగర్, మార్చి 04 (అక్షరం న్యూస్ )**

తెలాంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలనా దరఖాస్తు చేసుకున్న వారికి సవరణ లకు మరో వారం రోజులు అవకాశం కల్పిస్తూ కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లోని మున్సిపల్ కార్యాలయం లో ప్రజా పాలనా సేవా కేంద్రం కార్యాలయం ని ఏర్పాటు చేశారు. సోమవారం రోజున మున్సిపల్ కార్యాలయం లో ప్రజా పాలనా సేవా కేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మున్సిపల్ కమీషనర్ కె. నాగరాజు లు ఏర్పాటు చేసినారు. ఈయొక్క ప్రజా పాలనా సేవా కేంద్రం లో అర్హులైన లబ్ధిదారులు గతంలో దరఖాస్తు చేసుకునిన వాటికి సంబందించిన ఏవైనా సవరణలు వున్నచొ సంప్రదించవలసిందిగా సూచించారు. ఇట్టి ప్రజా పాలనా సేవా కేంద్రం మున్సిపల్ కార్యాలయం లో ఉదయం పది గంటల ముప్పై నిముషాలు నుండి సాయంత్రం అయిదు గంటల వరకు అందుబాటులో ఉంటుందని, కావున చొప్పదండి పట్టణ ప్రజలు ఈ అవకాశం ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## చొప్పదండి పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ పోలీసుల కవాతు

**రాబోవు పార్లమెంట్ ఎన్నికలదృష్ట్యా పోలీసుల కవాతు**



చొప్పదండి /కరీంనగర్, మార్చి 04 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలో రాబోవు పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా చొప్పదండి పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్, కరీంనగర్ స్పెషల్ సాల్ టీమ్స్, చొప్పదండి పోలీసుల యుక్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ చౌరస్తాలో చొప్పదండి సిఐ మాట్లాడుతూ పార్లమెంట్ ఎలక్షన్ల దృశ్య ప్రజలందరూ శాంతిభద్రతలకు సహకరించాలని ప్రశాంత వాతావరణంలో ఎలక్షన్లు జరిగేలా సహకరించాలని అసాంఘిక శక్తులపై పటిష్టమైననేగా ఉంటుందని ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛ ఆధ్వర్యంలో వినియోగించే వినియోగించుకునేందుకు ఇట్టి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగినదని తెలిపారు. అనంతరం చొప్పదండి లయన్స్ క్లబ్ సభ్యులు కేంద్ర బలగాలకు శాలువతో సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు ఎస్ఐలు, కరీంనగర్ ఆర్.ఐ అడ్మిన్ మూడం సురేష్,చొప్పదండి ఎస్ఐ, చొప్పదండి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన కేసును తీసివేయడానికి డబ్బులు డిమాండ్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ మార్చ్ 4 (అక్షరం న్యూస్): సిరిసిల్ల పట్టణం పెద్దూర్ గ్రామానికి చెందిన కొంపెల్లి విష్ణువర్ధన్ అనే వ్యక్తి ఇసుక ట్రాక్టర్ తో పట్టుబడగా సిరిసిల్ల టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. అదే గ్రామానికి చెందిన తుంగపల్లి విజేయ్ అనే వ్యక్తి అట్టి కేసును పోలీస్ అధికారులతో మాట్లాడి కేసు లేకుండా చేస్తానని 50 వేల రూపాయలు డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వకుంటే చంపుతానని విష్ణువర్ధన్ ను బెదిరించాడు. విష్ణువర్ధన్ సిరిసిల్ల పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా తుమ్మ విజయ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిరిసిల్ల పట్టణ సీఐ బి. రఘుపతి తెలిపారు. పోలీస్ అధికారులకు మేము సన్నిహితులం అంటూ అమాయక ప్రజలను బెదిరిస్తూ డబ్బులు వసూల్ కు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధితులు ఎవరైనా ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి పిర్యాదు చేయాలని ఈ సందర్భంగా కోరారు.

## హెూరాహెూరీగా కుస్తీ పోటీలు



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మర్చి04/అక్షరం న్యూస్:- మండల పరిధిలో

గద్వాల జిల్లా అయిజ పట్టణంలో వేసిన తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని సోమవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కుస్తీ పోటీలు హెూరాహెూరీగా కొనసాగాయి. పోటీల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన 32 మంది మల్ల యోధులు పాల్గొన్నారు. పోటీలు తిలకించేందుకు పరిసర ప్రాంత గ్రామీణ క్రీడాకారులు, మల్లయోధులు హాజరయ్యారు. ఆద్యంతం పోటీలు ఆసక్తికరంగా కొనసాగాయి. కుస్తీ పోటీలు ఫైనల్ విజేతలుగా 1)40,000? రాంచందర్, చండ చంద్ గ్రామం, బీజాపూర్ డిస్ట్రిక్ట్, కర్ణాటక,2) 25,000?రుద్రేష్ యాదవ్, హైదరాబాద్ తెలంగాణ,3) 15,000? వికాస్, హర్యానా,4) 7000? చరణ్, సంగారెడ్డి హైదరాబాద్,5) 3000? రామ్ శెట్టి, మెదక్, తెలంగాణ, నగదు రూపంలో బహుకరించారు. ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు,రైతులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన సేవా కేంద్రములో మహాలక్ష్మి, గృహజ్యోతి దరఖాస్తులను స్వీకరణ...



**సూర్యాపేట/నేరేడుచర్ల/మార్చి 04 (అక్షరం న్యూస్):** మండల ప్రజా పరిషత్ నేరేడుచర్ల కార్యాలయములో అభయహస్తం 6 గ్యారెంటీలలో భాగముగా మహాలక్ష్మి , గృహజ్యోతి కి సంబంధించి ప్రజా పాలన సేవా కేంద్రము ద్వారా సోమవారం రోజు న దరఖాస్తులను స్వీకరిస్తున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.సోమసుందర్ రెడ్డి . ఇట్టి కార్యక్రమములో మండల పంచాయతీ అధికారి ఇ.విజయకుమారి, పర్యవేక్షకులు శ్రీమతి ఆర్.విజయనిర్మల , సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, పంచాయతీ ఆపరేటర్ సంధ్యారాణి పాల్గొన్నారు.

## అగ్నిమాపక కేంద్రం మంజూరు చేయండి...

**- ఇంజమూరి వెంకటయ్య**



**సూర్యాపేట/ నేరేడుచర్ల/మార్చి 04(అక్షరం న్యూస్):** నేరేడుచర్ల మండల కేంద్రం పాలకవీడు , గరిడేపల్లి , పెన్ పహాడ్ మండలాలకు అందుబాటులో ఉన్నందున మున్సిపాలిటీ అయినందున నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ( ఫైర్ స్టేషన్ )మంజూరు చేసిన యెడల నాలుగు మండలాల పరిధిలో జరుగబోయే అగ్నిప్రమాదాల పట్ల ఆస్తి నష్టాలు , ప్రాణ నష్టాలు జరుగకుండా అందుబాటులో ఉంచి కాపాడిన వారుగుతారనీ ఇట్టి అగ్నిమాపక కేంద్రం ( ఫైర్ స్టేషన్ ) మంజూరుకి స్థానిక హుజూర్ నగర్ శాసన సభ్యులు ,రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ చూపి సంబంధిత శాఖా మంత్రి తో గానీ , సంబంధిత శాఖ అధికారులతో గానీ అగ్నిమాపక కేంద్రం ( ఫైర్ స్టేషన్ ) మంజూరు చేయడానికి వెంటనే సహకరించి ఈప్రాంత ప్రజానీకానికి మెరుగైన సౌకర్యాలు కల్పించి అభివృద్ధి ప్రదాతగా ప్రజా మన్ననలు పొందాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నేరేడుచర్ల మండల పార్టీ అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య పత్రికా ముఖంగా కోరారు.

## సిసి రోడ్లు పనులు ప్రారంభించిన జడ్పిటిసి రాపోలు



**సూర్యాపేట/నేరేడుచర్ల/మార్చి 04(అక్షరం న్యూస్) :** నేరేడు చర్ల మండలం కల్లూరు గ్రామంలోభారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సోమవారం సీసీ పనులను జడ్పిటిసి నరసయ్య ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్న వెంకటరెడ్డి శ్రీనివాస్ రావు కట్ట రామయ్య జ్యోతి బాబు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సైబర్ క్రైమ్ పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్స్ పై అవగాహన కార్యక్రమం




**జ్యోతి నగర్ మార్చ్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఇన్స్పెక్చర్ జె.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ వద్ద సోమవారం ఆటో డ్రైవర్లు ప్రయాణికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా ప్రజలకు అవగాహనా కల్పిస్తూ ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల డబ్బును దోచుకోవడానికి వివిధ రకాల మార్గాలను ఎంచుకొని మోసాలకు పాల్పడుతున్నారని తెలియజేసారు. సైబర్ నేరాల బారినపడి ఎవరైనా తమ అకౌంట్ నుండి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే స్పందించి 1930 నంబరుకు ఫోన్ చేసి వివరాలను అందించగలిగితే సైబర్ నేరగాల ఖాతా నుండి ఆ డబ్బును రికవరీ చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అట్టెం. శంకర్, కానిస్టేబుల్స్, కుమార్ %శీ%.శ్రీనివాస్, నిమ్మతి శ్రీనివాసు, ప్రశాంత్ పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ ని కలిసిన ఎంపీటీసీలు

**వరంగల్ జిల్లా /సంగెం/ మార్చి 04/అక్షరం న్యూస్:** సంగెం మండలానికి నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన నరేష్ ను మర్యాద పూర్వకంగా మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు కందగట్ల నరహరి ఆధ్వర్యంలో ఎంపీటీసీలు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, మెట్టుపల్లి మల్లయ్య, నరసింహస్వామి, జనగాం పద్మ శ్రీనివాస్ గౌడ్, ప్రచూర్ణ భాస్కర్ రెడ్డి, దుర్గారావు, పావని యుగంధర్, చిరురాల రజిత రాజు, కట్ల సుమలత నరేష్, మాజీ సర్పంచ్ బానోతు రవి, బిక్షపతి మాజీ కో-ఆప్షన్ మెంబర్ మన్సూర్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ దప్పు ఉద్యమ కళాకారుడు అందె భాస్కర్‌కు పురస్కారం

**సూర్యాపేట/ గరిడేపల్లి/మార్చి 04 (అక్షరం న్యూస్) గరిడేపల్లి :** తెలంగాణ డప్పు ఉద్యమ కళాకారుడు అందె భాస్కర్ కు ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారం వరించడం అభినందనియం అని సతీష్ డప్పు కళా బృందం వారు అన్నారు . ఢిల్లీ సంగీత నాటక అకాడమీ నుండి ఈ మేరకు అందె భాస్కర్ పేరును ప్రకటించింది. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల పరిధిలోని అందె గ్రామానికి చెందిన అందె (అంగడి) భాస్కర్ డప్పు వాయిద్య నేపథ్యాన్ని ఖండాంతరా లు దాటిన నేపథ్యంలో యువ పురస్కారం లభించింది. ఈ మేరకు ఢిల్లీలో ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారం అందుకొనున్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా డప్పుకు అరుదైన గౌరవం లభించడం పట్ల కళాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా అందే భాస్కర్ మాట్లాడుతూ..... పల్లెల్లో మారుమోగే డప్పు దరువును ప్రపంచవ్యాప్తంగా వినిపించడం చాలా గర్వంగా ఉందన్నారు. డప్పు దరువులో అంతర్జా తీయ కళాకారుడు సూర్య భగవాంతరావు వద్ద ఓనమాలు నేర్చుకొని జెతువులను దిగ దిగత్తా లకు చాటడానికి అవకాశం కలిగిందన్నారు. తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ సూచనల మేరకు తెలంగాణలో సుమారు 3000 మందికి డప్పు శిక్షణను అందించడం జరిగిందన్నారు. తన వద్ద శిక్షణ పొందిన



పురుషులే కాకుండా మహిళలు సైతం డప్పు వాయిద్యంలో ప్రావీణ్యం సాధించి జాతీయస్థాయిలో ప్రదర్శనలు ఇవ్వడం జరిగిందన్నారు. జాతీయ స్థాయిలో ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ పురస్కారం లభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అవార్డు రావడం తనపై మరింత బాధ్యత పెరిగిందని భవిష్యత్తులో డప్పు దరువును తెలియజేసేలా కళాకారులను తయారు చేస్తానన్నారు. అవార్డు ప్రకటించిన జూరీ సభ్యులకు కేంద్ర సంగీత నాటక అకాడమీ, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.





# పులగం బండ తండాలో తాగునీటి ఎద్దడిని నివారించాలి...

**- ఎండిఓకు సిపిఐ నాయుడు విజ్ఞప్తి**

**సూర్యాపేట/ నేరేడుచర్ల/మార్చి 04 (అక్షరం న్యూస్):** నేరేడుచర్ల మడలం పులగం బండ తండా గ్రామపంచాయతీ పరిధిలోని నాలుగు తండాలలో తీవ్ర మైన తాగునీటి ఎద్దడి నెలకొని ఉన్నదని నీటి ఎద్దడి నివారణకు తగు చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడు ఆయన సిపిఐ బాధ్యు లతో కలిసి సమస్యకు పరిష్కారం లేదని ముఖ్యమంత్రి దృష్టికి తాగునీటి సమస్యను తీసుకువెళ్లా లని ఇప్పటికే 70 శాతం పొలాలు ఎండిపోయాయి అని రైతాంగం గత 10ఏళ్లలో ఎప్పుడూ ఎదుర్కొనని దుర్భర పరిస్థితిలో ఉన్నారని ముఖ్యమంత్రి మరియు నీటిపారుదల శాఖ మంత్రి చొరవ చేసి పరిస్థితి అదుపులోకి తేవాలని ఆయన విజ్ఞప్తి చేశారు

ఆయన వెంట నేదేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ల జానయ్య నేరేడుచర్ల పట్టడా సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావుల సత్యం మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



### తెలంగాణ థర్మల్ పవర్ స్టేషన్ 8 వందల మెగావాట్ల రెండవ యూనిట్‌ను

# జాతికి అంకితం చేసిన ప్రధానమంత్రి

**జ్యోతి నగర్ మార్చి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ లో నిర్మించిన ఎనిమిది వందల మెగావాట్ల రెండవ యూనిట్ ను దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం అదిలాబాద్ జిల్లాలో జరిగిన కార్యక్రమంలో వర్చువల్ గా జాతికి అంకితం చేశారు. ఎన్టిపిసి డైరెక్టర్ ప్రసేన్జిత్ పాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రికిషన్ రెడ్డి అదిలాబాద్ ఏంపి సోయం బాపూరావు ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. ఎన్టిపిసి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సుమారు 56 వేల కోట్ల విలువైన విద్యుత్ సంబందించిన పనులను ప్రధానమంత్రి వర్చువల్ గా ప్రారంభించారు ఎన్టిపిసి జ్యోతి నగర్ టౌన్షిప్ లోని కాకతీయ ఫంక్షన్ హాల్ లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు అదిలాబాదులో జరిగే కార్యక్రమాన్ని బిగ్ స్క్రీన్ పై అందరూ వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి జనరల్ మేనేజర్ ఠాకూర్, మోహన్ రెడ్డి నిర్వహించగా ముఖ్య అతిథులుగా రామగుండం కమిషనర్ శ్రీకాంత్ ఎన్టిపిసి జాతీయ ద్వైపాక కమిటీ సభ్యుడు బాబర్ సలీం పాషా బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి క్యాతం వెంకటరమణ ఆడిటర్ రాములు స్థానిక కార్పొరేటర్ కొలిపాక సుజాత గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరేపల్లి రాజేశ్వర్ ప్రధాన కార్యదర్శి బండారి కనకయ్య జ్యోతిక క్లబ్ కార్యదర్శి రాజనర్సయ్య బిఎంఎస్ నాయకుడు వడ్డేపల్లి రామచందర్ కాలేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ ఆరెల్లి సత్యనారాయణ గౌడ్ గోదావరిఖని లయన్స్ క్లబ్ స్ఫూర్తి అధ్యక్షులు సంధినేని గోపాలరావు ఎన్టిపిసి అధికారులు ప్రశాంత్ శామ్యూల్ వెంకటేశ్వర్లు దీప్తి మహిళా సమితి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవానికి హాజరైన



అతిథులను అంగవస్త్రాలతో సన్మానించారు. ఎన్ టి పి సి చరిత్రను బిగ్ స్క్రీన్ పై ప్రదర్శించారు. కాగా ఇప్పటివరకు తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ మొదటి యూనిట్ ని కూడా ప్రధానమంత్రి జాతికి అంకితం చేయగా గత అక్టోబర్లో 100 మెగాపట్ల ఫ్లోటింగ్ సోలార్ పవర్ స్టేషన్ ను కూడా ప్రధానమంత్రి వర్చువల్ విధానం ద్వారా జాతికి అంకితం చేశారు .





## ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ కందగట్ల కళావతి



**వరంగల్ జిల్లా /సంగెం /మార్చి 04/అక్షరం న్యూస్:** సంగెం మండలప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కళావతి,ఎంపీడీఓ తో కలిసి ప్రజా పాలన సేవా కేంద్రం ప్రారంభోత్సవం చేశారు. దీనిలో ఇంతకు ముందు అప్లై చేసుకోని తప్పులు జరిగిన వారి దరఖాస్తు మరియు క్రొత్తగా అప్లై చేసుకునే వారికి దరఖాస్తు తీసుకోవడం జరిగి0ది. ఈ కార్యక్రమములో వైస్ ఎంపీపీ బుక్కమల్లయ్య ఎంపిఓ కొమురయ్య జీపీ స్పెషల్ ఆఫీసర్స్ , ఎంపీటీసీలుమరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాపాలన హెల్ప్ డెస్క్ ప్రారంబించిన ఎంపిపి సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి



**కరీంనగర్/సైదాపూర్,మార్చి04(అక్షరం న్యూస్):**మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని రాష్ట్ర ఎంపీపీల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సైదాపూర్ ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజా పాలన సేవ కేంద్రం లో దరఖాస్తు చేసుకున్నవారు వారి దరఖాస్తులలో ఏమైనా తప్పులుంటే సవరణ చేసుకునే వెసులుబాటు ఉంటుందని,గతంలో దరఖాస్తు చేసుకొనని వారు కొత్తగా ప్రజాపాలన హెల్ప్ డెస్క్ లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దూలం మంజుల, ఎంపీడీవో యాదగిరి, సూపర్డెంట్ ప్రేమ్ సాగర్, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిద్రావస్థలో ఎక్సైజ్ అధికారులు

- మద్యం సిండికేట్ దందా పై ఎమ్మెల్యే ఎందుకు స్పందించడం లేదు....?
- నిబంధనలకు విరుద్ధంగా మద్యం సిండికేట్ దందా బీఎస్పీ పార్లమెంట్ ఇంచార్జ్ యెర్రా కామేష్



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చ్.04/ అక్షరం న్యూస్:** మద్యం సిండికేట్ పై ఎక్సైజ్ అధికారులు నిద్రావస్థలో ఉన్నారని, నియోజకవర్గంలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం సిండికేట్ దందా నడుస్తున్నా ఎమ్మెల్యే ఎందుకు స్పందించడం లేదని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ యెర్రా కామేష్ సోమవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం ఎక్సైజ్ అధికారులు వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. నియోజకవర్గంలో యదేచ్చగా మద్యం సిండికేట్ దందా నడుస్తున్నా ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. అందుకు ఉదాహరణ ఇటీవల జరిగిన టాస్క్ ఫోర్స్ వారు పాల్వంచలో దాడులు నిర్వహించి పాల్వంచ లో వైన్ షాప్ నిర్వాహకుడికి 5లక్షలు జరిమానా విధించడం ,అదేవిదంగా ఖమ్మం నుండి స్క్వాడ్ వారు వచ్చి రామవరం లోని వైన్ షాప్ లో దాడులు నిర్వహించి షాప్ సీజ్ చేశారంటే కొత్తగూడెం అధికారుల మామూళ్ల మత్తు ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చని అనుమానం వ్యక్తం చేశారు .ఇకనైనా ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపులపై దాడులు చేసి అరికట్టాలని కోరారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసేందుకే ప్రజా పాలన

- నిరంతరం దరఖాస్తుల స్వీకరణ
- మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు





**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మార్చి 4, అక్షరం న్యూస్:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులకు అందించేందుకే ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ ను ప్రారంభించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు పేర్కొన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ ను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుపరిచేందుకు విడతల వారీగా పథకాలను ప్రజలకు అందిస్తున్నారని అందులో భాగంగా గృహ జ్యోతి 500 రూపాయలకు సిలిండర్ కార్యక్రమాల దరఖాస్తులను నిరంతరం స్వీకరిస్తామని గతంలో ప్రజాపాలనలో అందించిన దరఖాస్తులలో తప్పు ఒప్పులు ఏవైనా ఉంటే వాటిని సరిచేసే అవకాశం ఉంటుందని తిరిగి ప్రజలు దరఖాస్తులు అందించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కట్ల వేణుమాధవ్, కౌన్సిలర్లు పసెడ్ల మమత సంపత్, చింతల సునీత రాజు, రెవెల్లి తిరుపతి. దున్నపోతుల రాజయ్య, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు స్థలాలు అప్పగించకపోతే పోరాటం ఆగదు

- పట్టాదారుల కేటాయించిన స్థలంలో నంబర్లు వేసి లబ్ధిదారులకు కేటాయించాలి
- పేదల పక్షాన పోరాటం చేసే పార్టీలు కలిసిరావాలి బీఎస్పీ పార్లమెంట్ ఇంచార్జ్ యెర్రా కామేష్, సేవ్ కొత్తగూడెం కన్వీనర్ జలాల్



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చ్.04/ అక్షరం న్యూస్ :** గత ప్రభుత్వ హాయంలో ఇల్లు లేని లబ్ధిదారులకు కేటాయించిన స్థలాలకు నెంబర్లు వేసి స్థలాలను చూపించాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ యెర్రా కామేష్, సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పాత కొత్తగూడెం ప్రాంతంలో ఇల్లు లేని వారికి కేటాయించిన స్థలాలను లబ్ధిదారులతో కలసి సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో లబ్ధిపొందే ఉదేశ్యంతో ఎన్నికలకు ముందు హడావుడి గా ఇంటిస్థలాలకు పట్టాలు పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు మరియు పాలకవర్గం స్థలాలను లబ్ధిదారులకు అప్పగించకపోతే పోరాటం ఆగదని నిరసన నిద్రతో అధికారులను నిద్ర తట్టి లేపుతామని హెచ్చరించారు. పేద ప్రజల కోసం మేము చేస్తున్న ఈ పోరాటానికి సామాజిక ఉద్యమకారులు, పేదల పక్షాన పోరాటం చేసే పార్టీలు కలిసి రావాలన్నారు. లబ్ధిదారులు ప్రజాప్రతినిధులను నిలదీయాలన్నారు. అర్హత లేని వారు ఉంటే ఇంతకాలం మున్సిపల్ పాలకవర్గంలో ఎందుకు ప్రశ్నించలేదు, ఎన్నిసార్లు కంప్లైంట్లు పెట్టారో, బహిరంగంగా ప్రకటించలన్నారు.

అధికారం ఏటు ఉంటే అటు మొగ్గు చూపే అధికారులు పద్ధతి మార్చుకోవాలన్నారు. కాలయాపన చేయకుండా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించాలని స్థలం చూపించాలని, అధికారులు పాలకవర్గం పనిచేయకపోతే నిలదీయడం తప్పని చెప్పడం ప్రశ్నించే పార్టీలకు మంచిది కాదని అది భవిష్యత్తుకు వారి మానుగాడకే ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో పోరాటం కొనసాగుతుందని అనేక సమస్యల మీద ఉద్యమాలు చేయడం తప్పదని ఆ వైపే నడుస్తామని ఆపేశక్తి ఎవరికీ లేదని హితవు పలికారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి స్థలం పరిశీలించి పలువురు సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరగా పూర్తి చేయాలని కోరారు.

ఈకార్యక్రమంలో జోగు ప్రదీప్, సాయి, గౌస్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా గాయత్రి విద్యానికేతన్ వార్షికోత్సవ ఆనందోత్సవ్




**పెద్దపల్లి టౌన్ మార్చి 04 అక్షరం న్యూస్ :** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ వార్షికోత్సవం ఆనందోత్సవ్ -2024 వేడుకలు ఆదివారం రోజు రాత్రి జూనియర్ కళాశాల మైదానంలో అట్టహాసంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణారావు విశిష్ఠ అతిథులు కేతిరి సుధాకర్ రెడ్డి బలగం కొమురయ్య మరియు నాదమునుల రామారావు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లెంకి శ్రీనివాస్ 2008లో ఈ గాయత్రి స్కూల్ ని స్థాపించి అంచెలంచెలుగా ఎదిగి ఎందరో విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంతో పాటు నేటి ఆధునిక సమాజంలోని పోటీని తట్టుకునేలా వారిని ప్రోత్సహిస్తూ కేవలం చదువు ఒక్కటే కాకుండా క్రీడలు తదితర ఇతర రంగాలలో కూడా ప్రావీణ్యత సాధించేలా చేసి రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేలా చేయడం అనేది గొప్ప విషయం అన్నారు కార్యక్రమాన్ని ఇంత అద్భుతంగా నిర్వహిస్తున్న గాయత్రి విద్యానికేతన్ యాజమాన్యాన్ని అభినందించి చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలను వీక్షించారు అనంతరం గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులను కేవలం చదువుపై మాత్రమే శ్రద్ధ పెట్టకుండా వారిలో దాగివున్న నైపుణ్యాలకు మెరుగులు దిద్దే ఆలోచనతో వారికి డ్రాయింగ్ స్పెల్ బీ కరాటే మరియు జాతీయ స్థాయి ఒలింపియాడ్ పోటీలలో పాల్గొనేలా వారికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు ముఖ్యంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఇన్స్పైర్ అవార్డుల్లో మా పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు వైష్ణవి సాత్విక లు ఎంపిక కావడం గర్వ కారణం అన్నారు అనంతరం కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ పాఠశాల సాధించిన విజయాలను వార్షిక నివేదిక రూపంలో అందరికీ వివరించారు భారీ వేదిక మీద విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు చూపరులను ఆకర్షించాయి ముఖ్యంగా భారత దేశ సమగ్రతను తెలిపే యుకెజి విద్యార్థులు ప్రదర్శించిన నృత్యం అందరి మన్ననలు పొందింది విద్యార్థులు ప్రదర్శించిన కోయ నృత్యం పల్లె వాతావరణాన్ని ప్రతిబింబిస్తూ రైతుల గొప్పదనం తెలిపే నృత్యం అందరినీ ఆకట్టుకుంది హై స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్స్ అందరినీ కట్టిపడేశాయి చివరగా కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆనందోత్సవ్ -2024 కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన అతిథులకు పోషకులకు పురప్రముఖులకు విద్యార్థినీ విద్యార్థులకు మరియు ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపి కార్యక్రమాన్ని ముగించారు.

# పోస్ట్ ఆఫీస్ సేవలు వినియోగించుకోవాలి

- ఐడిఓసి కార్యాలయంలో సబ్ పోస్ట్ ఆఫీస్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ : డా. ప్రియాంక అల



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మార్చ్.04/అక్షరం న్యూస్:** జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజలు మరియు సిబ్బంది పోస్ట్ ఆఫీస్ సేవలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక అల పేర్కొన్నారు. సోమవారం నాడు జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన సబ్ పోస్ట్ ఆఫీస్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ సిబ్బంది మరియు ప్రజలందరూ పోస్ట్ ఆఫీస్ సేవలు వినియోగించుకోవాలని అక్కడ లభించే బీమా పాలసీలలో సభ్యులుగా చేరి తమ భవిష్యత్తుకై భద్రత ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ పోస్ట్ ఆఫీస్ లో సేవింగ్స్ అకౌంట్స్, రికరింగ్ డిపాజిట్స్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, మనీ ఆర్డర్, రిజిస్టర్ పోస్ట్, స్పీడ్ పోస్ట్ మొదలగు సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో గన్య, పోస్టల్ సూపరిండెంట్ ఖమ్మం బి. రవి కుమార్, అసిస్టెంట్ పోస్టల్ సూపర్డెంట్ కొత్తగూడెం రంజిత్ కుమార్ చౌదరి, పోస్టల్ ఇన్స్పెక్టర్ రమేష్ నాయక్, పోస్ట్ మాస్టర్ ఏం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాకేష్‌ని సన్మానించిన యూనివర్సల్ యాజమాన్యం...





**ఖమ్మం/ తల్లాడ మార్చి 4 (అక్షరంన్యూస్):** హైదరాబాద్ లో జరిగిన సౌత్ ఇండియన్ కరాటే ఛాంపియన్ షిప్ లో ప్రథమ స్థానంలో నిలిచిన తల్లాడ యూనివర్సల్ పూర్వ విద్యార్థి కె. రాకేష్ ను పాఠశాల యాజమాన్యం సోమవారం సన్మానించారు. కరాటే మాస్టర్ జి శ్రీకాంత్ శిక్షణలో కరాటే నేర్చుకొని సౌత్ ఇండియన్ కరాటే ఛాంపియన్ షిప్ లో స్థానంలో నిలిచిన ఆయనను యూనివర్సల్ కరెస్పాండంట్ టీకే ప్రసన్నన్ శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చతువుతోపాటు మార్శల్ ఆర్ట్స్ లో కూడా ముందుండాలని సూచించారు. యూనివర్సల్ విద్యాలయంలో ఎల్ కె జీ నుండి టెన్త్ వరకు చదివిన రాకేష్ ప్రస్తుతం ఏం బి బి ఎస్ ద్వితీయ సంవత్సరం చతువుతున్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఛాంపియన్షిప్ షిప్ తీసుకొచ్చిన రాకేష్ ను డైరెక్టర్ మేరీ సోఫియా, ఇంచార్జి ప్రిన్సిపాల్ యాకోబ్, ఉపాధ్యాయులు అభినందిచారు.

## మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన బాస్కర్



**జనగామ జిల్లా/రఘునాథపల్లి:/( అక్షరం న్యూస్) మార్చి 4:** మండలంలోని భాంజీపేట గ్రామానికి చెందిన కన్న లక్ష్మిసోమనర్సయ్య దంపతుల కుమారుడు కన్న భాస్కర్ మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలిచాడు. ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో జూనియర్ లెక్చరర్ ఉద్యోగానికి ఎంపికై సోమవారం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామకపు ప్రతిని అందుకున్నారు. ప్రాథమిక స్థాయి నుంచి కళాశాలల వరకు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేశారు.

2017 గురుకుల టిజి టి 2019 టిఆర్టి తెలుగు లాంగ్వేజ్ పండిట్ ఉద్యోగం సాధించగా తాజాగా జూనియర్ లెక్చరర్ఉద్యోగానికి ఎంపికై ముచ్చటగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ పేదరికం చదువుకు, ఉద్యోగం సాదించడానికి అడ్డుకాదని కష్టపడితే ఫలితం తప్పక ఉంటుందన్నారు. తన తల్లిదండ్రులు, బార్య ప్రోత్సాహంతో జూనియర్ లెక్చరర్ జాబ్ సాదించినట్లు తెలిపారు. పేదరికంలో కష్టాలు చూసానని, ఉన్నత స్థాయి ఉద్యోగం సాధించి పేద మధ్యతరగతి ప్రజలకు సేవలు అందిస్తానన్నారు, మూడు ఉద్యోగాలు పొందడం పట్ల గ్రామస్తుల హర్షం వెలిబుచ్చారు.

## మారు మూల గ్రామం మంగళబోడును సందర్శించిన డిఎం.హెచ్.ఓ డా. శిరీష

- 22మంది పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేసి అవగాహన కల్పించిన డిఎం. హెచ్. ఓ





**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చ్.04 /అక్షరం న్యూస్:** భద్రాద్రి జిల్లాల్లో ఇమ్మ్యునైజేషన్ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జేవీఎల్ శిరీష ముద్దుకూరు గ్రామం ఎర్రగుంట పిహెచ్సి పరిధిలో 11 కిలోమీటర్ల దూరంలోని మారుమూల మంగళ బొడు గుత్తి కోయ అవాసలను సందర్శించి అక్కడి తల్లిదండ్రులను పల్స్ పోలియో చుక్కల ఆవశ్యకత పై అవగాహన కల్పించి అక్కడి 22మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం వారికి కుటుంభ నియంత్రణ , గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ,మరియు పిహెచ్సీలో వివరాల నమోదు ,ఎన్ఆర్సీ వివరాల నమోదు పై అవగాహన కల్పించారు. పిహెచ్సి వైద్యులు ,ఎఎన్ఎం లు, ఆశలు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షులు పొందెం వీరయ్యను కలిసిన డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల, జడ్పి చైర్మన్ కంచర్ల




**భద్రాద్రి జిల్లా/ భద్రాచలం/ మార్చ్.04/అక్షరం న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు పొందెం వీరయ్యను ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం భద్రాచలంలోని వీరయ్య స్వగృహంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు ఆయనకు బొకే, శాలువాలతో సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మగుడి చైర్మన్ మహీపతి రామలింగం, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు తోట దేవీప్రసన్న, పాల్వంచ మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, గండు భరత్ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ ఉద్యోగాలకు మండల వాసుల ఘన విజయం..

- ఉద్యోగ నియామక పత్రాలతో స్వప్న, మౌనిక

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చ్ - 04 (అక్షరం న్యూస్) కోనరావుపేట:** తెలంగాణ రాష్ట్ర గురుకుల బోర్డు నిర్వహించిన ఉపాధ్యాయ నియామకాల్లో మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన ఆసరి స్వప్న, వట్టిమల్ల(గొల్లపల్లి) గ్రామానికి చెందిన దుండ్ర మౌనిక నియామక పత్రాలను అందుకున్నారు. హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించిన ఉద్యోగ పట్టాల పంపిణీ కార్యక్రమంలో నియామక పత్రాలను తీసుకున్నారు. ప్రభుత్వమే స్వయానా భోజన వసతులు కల్పిస్తూ ఉపాధ్యాయ వృత్తితో భవిష్యత్ కార్యాచరణను తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చేసిన ప్రసంగం స్ఫూర్తినిచ్చిందన్నారు. కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం నెలల కాలంగా వేచి ఉన్న తమ ఫలితాలను ప్రకటించి త్వరితగతిన ఉద్యోగాలు ఇవ్వడంపై కృతజ్ఞతలు తెలిపారు.



## శెట్టి రంగారావుని పరామర్శించిన డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని విక్రమార్క...



**ఖమ్మం/తల్లాడ మార్చి 4 (అక్షరంన్యూస్):** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 58 వ డివిజన్ కు చెందిన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి శెట్టి రంగారావు ఇటీవల కాలుకు శస్త్ర చికిత్స జరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. అని తెలిసి వారి నివాసంలో రంగారావు ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క పరామర్శించారు. వివిధ హొదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

## నేడు పాలేరు నియోజకవర్గం లో మంత్రి పొంగులేటి పర్యటన

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మర్చి 4/ అక్షరం న్యూస్:** తెలంగాణ రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూసుమంచి మండలంలో పర్యటించనున్నారు. తొలుత ఇటీవల వివాహం అయిన ధర్మతండా మాజీ సర్పంచ్ కుమారున్ని ఆశీర్వదిస్తారు. గురవాయిగూడెంలో గృహజ్యోతి పథకాన్ని, సీసీ రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తారు. అనంతరం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో ట్రై సైకిళ్ల ను పంపిణీ చేస్తారు. కావున పాలేరు నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు, అభిమానులందరూ అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయగలరు అని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం తంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు



# రాంనారాయణకు కూనంనేని , నందిని పరామర్శ





**ఖమ్మం/ తల్లాడ మార్చి 4 (అక్షరంన్యూస్):** ఖమ్మం టియుడబ్ల్యూజె (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి , కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు. కాంగ్రెస్ నేత మల్లు నందిని పరామర్శించారు . ఇటీవల రాంనారాయణ గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకున్న విషయం విధితమే. సోమవారం ఖమ్మం బైపాస్ రోడ్డులోని రాంనారాయణ ఇంటికి కూనంనేని సాంబశివరావు, మల్లు నందిని వెళ్లి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జికేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, బుల్లెట్ బాబు, పసుపులేటి దేవేందర్, టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు
వై. మాధవరావు విడి.చెరుకుపల్లి శ్రీనివాస్, జనార్ధనాచారి, కళ్యాణ్, రమేష్ తదితరులు ఉన్నారు.

# పాడుబడుతున్న పల్లెప్రకృతి వనాలు





- పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం
- నీరందించడంలేదనే విమర్శలు
- ఎండిపోతున్న మొక్కలు

**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 04 (అక్షరం న్యూస్):** ఏదో మొక్కలు నాటామా.. వదిలేశామా.. అన్నట్లుగా మండలంలో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసి చేతులు దులుపుకొన్నట్లు ప్రస్తుతం అధికారుల తీరు కనిపిస్తోంది. లక్షలు వెచ్చించి రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రకృతి వనాలు కొన్ని గ్రామాల్లో ఆహ్లాదాన్ని పంచుతుంటే .. మరికొన్ని గ్రామాలలో మొక్కలు ఎండిపోయి దర్శనమిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతో అలసత్వంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరకుండా పోతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పల్లెల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు చేసింది. మండల వ్యాప్తంగా 22 గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. వీటి నిర్వాహణ బాధ్యత సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు అప్పగించారు. మండలంలో పూర్తయిన పల్లె ప్రకృతి వనాలు మొదట్లో అందరి సహకారంతో పూర్తి చేశారు.అక్కడక్కడ పల్లె ప్రకృతి వనాల్లో మొక్కలు నాటినా.. నెలలో ఒకటి,రెండు సార్లు కూడా మొక్కలకు నీరందిస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ప్రతీ గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, నీటి ట్యాంకర్ ను అందించినా నిరుపయోగంగానే కనిపిస్తోంది. రోజుల తరబడి నీటిని సరఫరా చేయకపోవడంతో ఉన్న కాస్త మొక్కలు పూర్తిగా ఎండిపోతున్నాయి.
ఇటీవల కాలంలో గ్రామ సర్పంచ్ పదవీ కాలం ముగియండ తో పల్లె ప్రకృతి వనాల నిర్వహణ బాధ్యత పంచాయతీ కార్యదర్శులకు, పంచాయతీ సిబ్బందికి అప్పగించింది. అడపాదడపా ఉన్నతాధికారులు పర్యటన చేస్తున్న సందర్భాల్లోనే మొక్కలకు నీళ్లు పోస్తూ.. ఫొటోలకు ఫోజులిస్తున్నారు. ఆ తర్వాత అంతా షరా మాములుగా మారిపోతుంది. కాని అధికారుల నిర్లక్ష్యంతో పల్లె ప్రకృతి వనాల పరిస్థితి అధ్వానంగా కనిపిస్తోంది. ఏదో ఊరు చివరన హడావుడిగా పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసి వదిలేయడంతో.. అప్పుడే మైదాన ప్రాంతాలుగా మారిపోయి కనిపిస్తున్నాయి. సరైన నిర్వహణ, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రకృతి వనాలు ఏడారిని తలపిస్తున్నాయి. కొన్ని గ్రామాలలో మొక్కలు దెబ్బతినకుండా కంచెలు, బోర్డులు ఏర్పాటు చేశారే తప్ప ఆ మొక్కలను బతికించాలంటే నీళ్లు మాత్రం పోయడం లేదు. కనీసం ఎండిపోయిన మొక్కల స్థానాల్లో వేరే మొక్కలు నాటడం లేదు. దీనికి తోడు అధికారులు ఈ వనాల వైపు కన్నెత్తి చూడటం లేదు. దాదాపుగా మండలంలోని కొన్ని గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలకు గేట్లు కూడ లేకుండా గాలికి వదిలేసిన పరిస్థితులు కనిపిస్తున్నాయి.
పల్లె ప్రకృతి వనాలు ప్రస్తుతం పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్నాయి. రాజుల పైస రాళ్లపాలు అన్న చందంగా అధికారుల తీరు మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు పల్లె ప్రకృతి వనాలపై దృష్టి సారించాలని భీమదేవరపల్లి మండల ప్రజలు కోరుతున్నారు.

# మదర్ థెరిసా యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకి పరీక్ష సామగ్రి పంపిణీ...

**ఖమ్మం/తల్లాడ మార్చి 4 (అక్షరంన్యూస్):** మదర్థెరిసా యూత్ ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న సుమారు 70 మంది విద్యార్థులకు సోమవారం పరీక్ష సామగ్రి అందజేశారు. ఏన్కూర్ మండల పరిధిలోని తిమ్మారావు పేట గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సెయింట్ మేరీ పాఠశాలలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మదర్ తెరిస్సా యూత్ ఆధ్వర్యంలో పరీక్ష ఫ్యాడ్లు, పెన్నులు, తదితర సామాగ్రిని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసి పాఠశాలకు ,గ్రామానికీ మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో యూత్ అధ్యక్షులు ముగిత్యాల లక్ష్మణ్ ,వైస్ ప్రెసిడెంట్ భాను, సురేష్,.రామారావు,రవి, ఎం.దేవరాజు.వి రవి , కొప్పుల వెంకట్, మేడం నరేష్, కోటేశ్వరావు .జయరాజు ,పాఠశాలల సిబ్బంది, తధితరులు పాల్గొన్నారు.



# కరాటే పోటీల్లో బాలభారతి విద్యార్థుల ప్రతిభ...






- అభినందించిన కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్

**ఖమ్మం/ తల్లాడ మార్చి 4 (అక్షరంన్యూస్):**
సౌత్ ఇండియన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో తల్లాడ బాలభారతి విద్యాలయం విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. అండర్ 14 విభాగంలో వేదార్యన్ శ్రీరంగ, సిద్ధార్థ, ఉదయ్ చరిత, సాయి విగ్నేష్ గోల్డ్ మెడల్ సాధించారు.
మను, ధనుష్, హితేష్ శ్రీరంగ, అక్షిత, సిద్ధార్థ బ్రోజ్ మెడల్ సాధించారు. వీరితోపాటు మరో ఐదుగురు సిల్వర్ నలుగురు బ్రాంచ్ మెడల్ సాధించారని విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ తెలిపారు.
ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించి చదువుతోపాటు అన్నిటిలో రాణించడం సంతోషకరమని అన్నారు. అభినందించిన వారిలో కేఎస్ఎం విద్యాసంస్థల డైరెక్టర్ కోటగిరి శ్రావణి, ప్రిన్సిపాల్ తాళ్లూరు రామారావు, ఇన్చార్జి లగడపాటి మాధవి, కరాటే కోచ్ బాబు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో పోటీకి సీపీఐ సిద్ధం:కూనంనేని

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మర్చి 4/ అక్షరం న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఐ పోటీ సిద్ధమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం ఖమ్మం ఎంబి గార్డెన్ లో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కూనం నేని మాట్లాడుతూ తప్పుడు నివదికలుతో పేదరికం రూపుమాపినట్లు మోడీ సర్కార్ అబద్ధాలు చెప్తుందని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి మేజిక్ ఫిగర్ సీట్లు కూడా రావుఅని తెలిపారు. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చితీరుతుంది.దేశ ప్రజలు చైతన్యవంతులు మీ సెంటిమెంట్ రాజకీయాలు ఇంకా సాగనివ్వరుఅని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ పువ్వాడ నాగేశ్వరరావు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాష ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కంట్రోల్ కమిషన్ సభ్యులు మహమ్మద్ మౌలానా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండి సురేష్ అయోధ్య ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు సమితి సభ్యులు మండల, పట్టణ కార్యదర్శులు ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఏడుపాయల జాతర విజయవంతం చేయ్యాలే...





**- ఆధ్యాత్మికం ఉట్టిపడేలా వన దుర్గ అమ్మ వారి జాతర జరపాలి**
**- మెదక్ జిల్లా అధికారుల సమీక్షలో...**
**-మెదక్ ఎమ్ ఎల్ ఎ డా: మైనం పల్లీ రోహిత్ రావు**

**మెదక్ బ్యూరో /మార్చి04(అక్షరం న్యూస్):** ఏడుపాయల జాతర ఎల్లలు దాటేలా... అత్యంత వైభవోపేతంగా నిర్వహించాలని... ఆదికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ఏడుపాయల వన దుర్గ భవాని మాత జాతర పై మెదక్ ఎమ్మెల్యే డా: మైనం పల్లీ రోహిత్ రావు అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే డా మైనం పల్లీ రోహిత్ రావు మాట్లాడుతూ ఎంతో మహిమాన్వితం తో ఏడుపాయల వన దుర్గ భవాని జాతర నిర్వహించాలని, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా జాతర ఏర్పాట్లు చేయాలని, ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి సేవలో తరించాలని, ఏడుపాయల అమ్మవారికి,మెదక్ ప్రజలకు సేవ చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని , అధికారులు భక్తులకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా జాతర విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. జాతర నిర్వహణలో. త్రాగు నీరు, మరుగుదొడ్లు, అదనపు స్నాన ఘట్టాలు, బ్యాటరీ ట్యాప్స్, అంతర్గత రోడ్లు, వైద్యం, వసతి, పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా, రహదారుల అభివృద్ధి , క్యూలైన్ తదితర ఏర్పాట్లు మరియు ప్రతి ఏడాది భక్తుల తాకిడి పెరుగుతూనే వుంది. ఈ ఏడాది 07 లక్షల మంది దుర్గ భవాని మాతను దర్శించుకొనున్నట్లు ప్రాథమిక అంచనా వేశారని అన్నారు. భక్తుల తాకిడికి అనుగుణంగా జిల్లా పాలన యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైందని చెప్పారు తెలంగాణలో మెదక్ జిల్లాలో ప్రముఖ ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల జాతర ఏడాదికి ఒకసారి 03రోజుల పాటు జరుగుతుంది. ఈ జాతరకు రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి సైతం భక్తులు తండోపతండాలాగు తరలి వస్తారని అన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో శాఖల వారీగా మాట్లాడారు. పారిశుద్ధ్యంలో ఐదుగురు సెక్టర్ ఆఫీసర్లను, 100 డస్ట్ బిన్ లు, ఒక షిఫ్ట్ లో 300 మంది పనిలో నిమగ్నం అయ్యేటట్లుగా ఏర్పాట్లు చేస్తున్నామని , పనిలో నిమగ్నమయ సిబ్బందికి ప్రత్యేక డ్రెస్ కోడ్ లు ప్రత్యేక పాగింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు ఎమ్మెల్యే కు వివరించారు.దర్శన కోసం ప్రత్యేకంగా బ్యారికేడ్లు , పార్కింగ్, విఐపి పార్కింగ్ ,చెక్ డాం దగ్గర, భక్తుల క్యూ లైన్ ల కోసం పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ప్రత్యేకంగా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేస్తున్నామని 130 మంది గజ ఈతగాళ్లు ఉండేటట్లు రెండు షిఫ్ట్ లో పనిచేసేటట్టు నియామకం చేస్తున్నట్లు వివరించారు. భద్రత కోసం ప్రత్యేకంగా ఎన్ సి సి,పోలీస్ ,ఎన్ ఎస్ ఎస్ టీమ్ లు, 100 సిసి కెమెరాలు నాలుగు అంబులెన్సులు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వికలాంగులు వృద్ధుల కోసం ప్రత్యేకంగా 20 వీల్ చైర్లు ఏర్పాటు చేశామన్నారు. జాతర కోసం ప్రత్యేకంగా వైద్య శాఖను అలర్ట్ చేశారు. ఇందులో భాగంగా 250 మంది వైద్య సిబ్బందిని ,నాలుగు అంబులెన్సులు , శానిటైజర్లు మాస్కులు 10 మెడికల్ క్యాంపులు ఫాగింగ్ ఏర్పాటు,మందులు ,టాబ్లెట్స్ %ూ=ూ% ప్యాకెట్స్ ,పాముకాటు మందులు అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు. ప్రత్యేకంగా రవాణా సదుపాయం గురించి మాట్లాడుతూ అనేక రూట్లో వివిధ జిల్లాల నుంచి హైదరాబాదు లాంటి ప్రత్యేక నగరాల నుంచి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున మొత్తం వనదుర్గ భవాని దేవస్థానానికి 1507 ప్రత్యేక బస్సులు 8 మినీ బస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నట్లు అధికారులు ఎమ్మెల్యే కు తెలియజేశారు. దొంగతనాలు ,జేబు దొంగల నివారణ కోసం ప్రత్యేకంగా మఫ్టీ పోలీసులు ,మహిళల రక్షణ కోసం షీ టీంలు ఎక్సైజ్ లో లోటుపాట్లను తెలియజేయడం కోసం ఎక్సైజ్ టీంలు ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా అమ్మేటువంటి పదార్థాలపై నిఘా పెంచాలని ఎమ్మెల్యే రోహిత్ రావు అధికారులకు తెలియజేశారు. జాతరలో నిరంతరాయంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని కనురెప్ప మీటే సమయంలో కూడా విద్యుత్ పోకుండా చర్యలు తీసుకోవాలని అనేక రకాలుగా రక్షణ కల్పించాలని అధికారులను సూచించారు. వన దుర్గ భవాని జాతరలో ఈసారి వినూత్నంగా ఉండడం కోసం అడవి జంతువులు,క్రూర మృగాతో భక్తులను భయభ్రాంతులను రక్షణ కోసం ఫైర్ క్రాకర్స్ ను నిర్వహించాలని కొత్తగా ఏర్పాటు చేయాలని సూచించారు. గతం కంటే భిన్నంగా గతం కంటే వినూత్నంగా గతం కంటే నూతనంగా అమ్మవారి యొక్క దర్శన ఏర్పాట్లు చేయాలని టికెట్ కౌంటర్లు పెంచాలని ప్రసాదం కౌంటర్లు పెంచాలని టికెట్ కౌంటర్లు అయిదు, ప్రసాదం కౌంటర్ 25 గా పెంచాలని ,ఫైన్ బోర్డులు, సైన్ బోర్డులు ,రూట్ మ్యాప్ లు ఏర్పాటు చేయాలని , భక్తులకు తాగునీటి సరఫరాలో ఇబ్బంది కలగకుండా ఉండాలని ప్రత్యేకంగా నీటి కులాయిలు ఏర్పాటు చేయాలని నీటి కులాయిలను శుభ్రం చేయాలని కలుషిత నీటిని వెంట వెంటనే తొలగించాలని ఎమ్మెల్యే అధికారులకు తెలిపారు.

భక్తి ,సామాజిక విలువలు, సంస్కృతి, పెంపొందిచేటట్లుగా అనేక రకాల సామాజిక కార్యక్రమాలు ,సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని భక్తిని ఉట్టిపడే విధంగా అన్ని రకాల కార్యక్రమాలు నిర్వహించాలని ఎమ్మెల్యే అధికారులకు తెలిపారు.

అదరపు కలెక్టర్ వేంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ జాతర సందర్భంలో భక్తులు రద్దీ ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున దానికి అనుగుణంగా అధికారులు ఏర్పాటు చేయాలని ఏర్పాట్లలో ఎలాంటి పొరపాట్లు ఉండకుండా చర్యలు తీసుకోని ఏ ఒక్క భక్తుని కూడా ఇబ్బందు లేకుండా చేయాలని వివరించారు. అదరపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ వన దుర్గా భవాని కొంగు బంగారం అని కోరికలు తీర్చే తల్లి అని రాష్ట్రం నలుమూల నుండి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల కార్యక్రమాలు నిర్వహించి జాతరను విజయవంతం చేయాలని ప్రత్యేకంగా దేవాలయాన్ని అలంకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి,జిల్లా అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# రామగుండం ఎన్టిపిసి తెలంగాణ పవర్ ప్లాంట్ మెగా వాట్స్ జాతికి అంకితం చేసిన ప్రధాన మోడీ

**- ఆదిలాబాద్ జిల్లా బహిరంగ సభలో వర్చువల్ మీటింగ్ ద్వారా రిమోట్తో తెలంగాణ పవర్ ప్లాంట్ ను జాతికి అంకితం.**
**- ఆసియా ఖండంలోనే అతిపెద్ద పవర్ ప్లాంట్ గా రామగుండం ఎన్టిపిసి రికార్డ్.**
**- దేశ రాష్ట్ర అవసరాలకు విద్యుత్ వినియోగం రైల్వే లకు ఎంతో ఉపయోగం ప్రధాని నరేంద్ర మోడీ.**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 4 అక్షరం న్యూస్:** రామగుండం ఎన్టిపిసి తెలంగాణ పవర్ ప్లాంట్ రెండవ యూనిట్(2ఐ800) మెగా వాట్స్ విద్యుత్ ప్లాంట్ ను సోమవారం అదిలాబాద్ జిల్లాలో జరిగిన బహిరంగ సభలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా దేశానికి జాతికి అంకితం చేస్తూ రిమోట్ కంట్రోల్ ద్వారా తెలంగాణ పవర్ ప్లాంట్ కు ప్రారంభోత్సవం చేసి జాతికి అంకితం చేశారు. సభను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ దేశంలో విప్లవాత్మకమైన మార్పులు జరుగుతున్నాయని అత్యధిక టెక్నాలజీతో దేశ అవసరాల కోసం రాష్ట్రాలు అవసరాల కోసం రైల్వే విస్తరణల కోసం విద్యుత్ అవసరం ఉన్నందున తెలంగాణ విద్యుత్ పవర్ ప్లాంట్ ను ప్రారంభోత్సవం చేసి జాతికి అంకితం చేస్తున్నట్లు తెలిపారు. రైల్వే ద్వారా సరుకుల రవాణా ప్రయాణీలకు వివిధ ప్రాంతాలను చేరుకునేందుకు సౌకర్యంగా,ఆర్థిక వనరులు ప్రైవేట్ పరిశ్రమల నెలకొల్పనకు విద్యుత్ ఉత్పాదనలో సాంకేతిక అత్యాధునిక దృక్పథంతో విద్యుత్ పవర్ ప్లాంట్లను ప్రారంభించుకోవడం జాతీయ రహదారులను అభివృద్ధి చేసేందుకు బృహత్పరాలికలతో ముందుకు వెళ్తూ దేశాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్తూ ప్రపంచంలోనే అగ్రగ్రామీగా నిలబెట్టాలని సంకల్పంతో రాజకీయాలకు అతీతంగా దేశ ప్రజల శ్రేయస్సు కోసం ప్రయోజనాల కోసం సంక్షేమ అభివృద్ధి పనులతో పాటు విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన సాంకేతిక మార్పులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ ద్వారా రామగుండం ఎన్టిపిసి తెలంగాణ పవర్ ప్లాంట్ ను జాతికి అంకితం చేసే కార్యక్రమాన్ని ఎన్టిపిసి లోని కాకతీయ గెస్ట్ హౌస్ హాల్లో సోమవారం లైవ్ ప్రోగ్రాం ని ఏర్పాటు చేశారు. ఎన్ టి పి సి ఉద్యోగులు అధికారులు ఈ కార్యక్రమాన్ని లైవ్ ప్రోగ్రాం ద్వారా వీక్షించారు. సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలప్పుడే రాజకీయాలు తప్ప అధికారంలో రాష్ట్రంలో ఉన్న పార్టీ ఏదైనా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సన్నిహితంగా ఉంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం అభివృద్ధి కోసం వారి సహాయ సహకారాలు తీసుకుంటూ ముందుకెళ్తామని అన్నారు. ఇవాళ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్ టి పి సి రామగుండం లో తెలంగాణ రెండవ యూనిట్ (2ఐ800) ప్రారంభించుకొని జాతికి అంకితం చేయడం సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన ప్రకటించారు.అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం తెలంగాణ ప్రయోజనాల కోసం రామగుండం ఎన్టిపిసి లో మరో 3000 మెగావాట్ల పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని ఎన్టిపిసి యాజమాన్యానికి సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లవేళల కృషి చేస్తుందని దీనికోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నిధులను కేటాయించి తెలంగాణ రాష్ట్రానికి 85 శాతం వాటా విద్యుత్ వినియోగించేలా కృషి చేయాలని సభ ముఖంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున ప్రధాని నరేంద్ర మోడీని కోరుతున్నట్లు ఆయన అన్నారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అదిలాబాద్ ఎంపీ సోయం బాబు ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడి) రంజన్ పాండే రామగుండం ఎన్టిపిసి తెలంగాణ పవర్ ప్లాంట్, ఎన్టిపిసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.








## జనగామ జిల్లా కలెక్టర్ ను కలిసిన స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం



**జనగామ జిల్లా /రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) మార్చి 4 :** జనగామ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన రిజ్వాన బాషా షేక్ ను స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి కలెక్టర్ కార్యాలయం లో సోమవారంమర్యాదపూర్వకంగా కలిసారు. జిల్లాకు నూతన కలెక్టర్ గా రావడాన్ని స్వాగతిస్తూ, కలెక్టర్ కు ఎమ్మెల్యే పుష్పగుచ్చం అందించి అభినందించారు. ఈ సందర్భంగా జనగామ నియోజకవర్గం లోని లింగాల ఘనపూర్ ,రఘునాథపల్లి మండలాల లోని పలు సమస్యలపై మరియు అశ్వరావుపల్లి రిజర్వాయర్ కాలువ గురించి పలు గ్రామాల రెవిన్యూ సమస్యల పైన ఎమ్మెల్యే కలెక్టర్ తో చర్చించారు.

## చివరి ఆయకట్టు వరకు పంట పోలాలకు సాగునీరు అందించాలి

**-మంత్రి ఆదేశాల మేరకు కెనాల్ ను అకస్మిత తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 04 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లాలోని మంథని ప్రాంత రైతులకు సాగు నీరు అందించాల్సినదిగా జిల్లా కలే క్టర్ ముజామిల్ ఖాన్ సోమవారం స్వయంగా డి .83 కెనాల్ ఘూవపూర్ గుండారం మరియు బేగంపేట కెనాల్ లలోసాగునీటి నీ పరిశీలించారు. గుండారం చెరువుకు 200 క్యూసెక్కుల నీరు దిగువా బెగంపేట చెరువు నుండీ 350 క్యూసెక్కుల నీరు రైట్ సైడ్ కెనాల్ ద్వారా మంథని ముత్తారం రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే లక్ష్యంగా రైతుల పంట పొలాలకు పూర్తి స్థాయి లో సాగునీరు అందించే విధంగా చూడాలని పలుశాఖ అధికారులను కలెక్టర్ కోరారు.. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెసు కిసాన్ సెల్ అద్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి నీటిపారుదల శాఖ ఈ ఈ బాలరామ్,డి ఈ ఈ రమేష్, ఈ ఈ కొవ్వూరి రాజెందర్, వారి వెంట కాంగ్రెసు నాయకులు అరెల్లి కొమురయ్య, ముస్త్యాలశ్రీనివాస్, ఆకుల ఓదెలు, పర్శవేన మోహన్, సింగవీన ఆయిల్ కుమార్, మాదసి శ్రీనివాస్ అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.